
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 10, జూలై 2025 | 16 పేజీలు





# సమ్మె.. సక్సెస్

నల్ల చట్టాల రద్దుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ ర్యాలీలు

కార్మిక చట్టాలు కాపాడుకునేందుకు సమరశీల పోరాటాలు

కనుమరుగవుతున్న కార్మిక ప్రయోజనాలు

ఉపాధి హామీ చట్టానికి తూట్లు

కార్మికుల సమస్యలపై గళం విప్పిన ట్రేడ్ యూనియన్ల నాయకులు

## కదం తొక్కిన కార్మిక లోకం

139 సంవత్సరాల క్రితం కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి ఎనిమిది గంటల పని దినాలను సహకారం చేసుకున్నారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా సాధించుకున్న ప్రయోజనాలు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలతో, చట్టాల కారణంగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడడంతో ట్రేడ్ యూనియన్లు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చి విజయవంతం చేశాయి. అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను కుదించి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చింది. ఈ కోడ్ ల అమలు ఆయా రాష్ట్రాల ఇష్టానికి వదిలేసి గెజిట్ విడుదల చేశారు. 2024లో జరిగిన ఎన్నికల





**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కార్మిక లోకం కదం తొక్కింది. కేంద్ర ప్రభుత్వము తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాలలో భారీ ర్యాలీలు నిర్వహించారు. ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ నినాదాలతో నినందించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి , సమస్యల సాధనకు సమరశీల పోరాటాలు చేపట్టాలని, ఐక్యతతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని, నల్ల చట్టాలు రద్దు చేసేంతవరకు పోరాటాలు సాగించి కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిపించాలని నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. వీధులన్నీ కార్మిక లోకంతో నిండిపోయాయి. వీధులన్నీ ఎరుపు భయంగా మారాయి. ఎక్కడ చూసినా ట్రేడ్ యూనియన్ల జెండాలు దర్శనమిచ్చాయి.

2 లో..




2 లో..

# ఎన్నికల..TE కోలాహాలం

విడుదలైన ఎంపిటిసిల డీ-లిమిటేషన్ నోటిఫికేషన్

ఉమ్మడి జిల్లాలో పెరిగిన 4 ఎంపిటిసి స్థానాలు

ఎంపిటిసిల స్థానాల పునర్విభజనపై అభ్యంతరాల స్వీకరణ

12న తుది జాబితాల ప్రకటన

త్వరలో వెలువడనున్న ఎన్నికల నోటిఫికేషన్

**ప్రభాతవార్త -భువనగిరి**
ఎన్నికల నిర్వాహణలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఎంపిటిసిల డీ-లిమిటేషన్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 2019లో జరిగిన ఎంపిటిసి స్థానాలకు అదనంగా 4 స్థానాలు పెరిగాయి. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 1, నల్లగొండ జిల్లాలో 3 ఎంపిటిసి స్థానాలు పెరిగాయి. సూర్యాపేట జిల్లాలో ఎంపిసిటి స్థానాలు పెరుగకుండా యధా విధిగా ఎన్నికలు జరుగనున్నాయి. ఇదిలా ఉండగా ఎంపిటిసి డీ-లిమినేషన్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న వాటిపై క్షేత్ర స్థాయిలో అభ్యంతరాలను స్వీకరిస్తున్నారు. వాటిని నేడు, రేపు పరిశీలించి ఈ నెల 12న తుది జాబితాను ప్రకటిస్తారు. 2019లో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో భాగంగా నల్లగొండ జిల్లాలో 349 స్థానాలకు ఎన్నికలు జరిగితే ప్రస్తుతం మూడు స్థానాలు



2వ పేజీలో..

## భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను
# వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి**

నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త జూలై. 09

అన్ని ప్రభుత్వ పథకాలలో పురోగతి తీసుకువచ్చేలా ఎంపీడీవోలు పనితీరును మెరుగుపరచుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలతో వివిధ అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో అతిసారం, నీటి వల్ల సంక్రమించే వ్యాధులు పెరగకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత పూర్తిగా గ్రామపంచాయతీలదేనని ,దీనిని ఒక సవాల్ గా తీసుకొని ఎక్కడ పారిశుద్ధ్య లోపం కారణంగా జబ్బులు రాకుండా చూడాలని ఆదేశించారు. స్కూల్ టాయిలెట్లు, ఇతర పనులకు సంబంధించి అంచనాలను నిర్దేశించిన సమయంలో సమర్పించడమే కాకుండా, పారదర్శకంగా సమర్పించాలని, పనులలో పురోగతి ఉండాలని అన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ద్వారా ఉపాధి హామీ పథకం కింద్రప్రతి పాఠశాలలో సోక్ పిట్లు నిర్మించాలని, దీనిద్వారా విద్యార్థుల్లో నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు .అలాగే ప్రతి పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో న్యూట్రి గార్డెన్ లను చేపట్టాలని, ఇందుకుగాను మొక్కలు నాటాలని ఆదేశించారు. ఇంటింటికి మొక్కలు ఇచ్చే కార్యక్రమాన్ని మూడు, నాలుగు రోజుల్లో

## సార్వత్రిక సమ్మె సక్సెస్

**(మొదటి పేజీ తరువాయి..)**

తర్వాత బిజెపి కూటమి ప్రభుత్వాలు కొత్తగా కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నాయి. ఈ క్రమంలో 10 నుంచి 12 గంటల పని దినాలు అమలు జరిపేందుకు పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం తెలిపాయి. దీంతో కార్మికులపై మూడు నుంచి నాలుగు గంటలు అదనపు పని భారము పడుతుంది. మహిళలు 12 గంటల పాటు రోజు పనిచేయాలంటే ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుంది. తెలుగు రాష్ట్రాల్లో కూడా అధిక పని గంటలు అమలు చేసేందుకు ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేశాయి. దీని ప్రకారం వాణిజ్య సంస్థల కార్మికులు ఉద్యోగులు రోజుకు 10 గంటలు పని చేయాలి. వారానికి 48 గంటలకంటే ఎక్కువ పని చేయడానికి వీలులేదని పనిచేస్తే ఓవర్ టైం వేతనాలు చెల్లించాలని కార్మిక శాఖ ఉత్తర్వుల్లో ఉంది. ఈ ఉత్తర్వుల ప్రకారము పనిచేయకపోతే పనుల నుంచి తొలగిస్తారు. యాజమాన్యాలు అధిక లాభాలు పొందేందుకు కార్మికులు ఉద్యోగులను ఓవర్ టైం చేయాలని ఒత్తిడి చేసేలా నూతన లేబర్ కోడులు దోహదపడుతున్నాయి. ఈ క్రమంలోనే నల్ల చట్టాల రద్దుకుగాను కార్మికుల లోకం దేశవ్యాప్తంగా కథం తొక్కింది. సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడంతో బుధవారము ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 71 మండల కేంద్రాలలో, 12 నియోజకవర్గాల కేంద్రాలలో ట్రేడ్ యూనియన్ల నాయకులు ర్యాలీలు, నిరసనలు తెలిపారు. సిపిఎం, సిపిఐ, టి ఎన్ టి యు సి, సిఐటియు, తదితర రాజకీయ పక్షాలు, కార్మిక సంఘాలు ఐక్యంగా సమ్మెలో పాల్గొని ర్యాలీలు, ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, అప్రెంటిస్, థర్డ్ పార్టీ ట్రైనీలుగా పనిచేస్తున్న కార్మికుల సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరారు. కనీస వేతనము నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులందరికీ నెలకు కనీస పెన్షన్ 9000 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఎన్పిఎస్, యు పి ఎస్ ను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలన్నారు. స్కీం వర్కర్స్ కి కనీస వేతనము ఐ ఎస్ ఐ, పి ఎఫ్, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరింప చేసేలా చూడాలని సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకు 600 రూపాయలు వేతనం చెల్లించాలన్నారు. నాలుగు లేబర్ కోడెలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలన్నారు. కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ సమ్మెలో ఏఐటియుసి, ఐఎఫ్టియు, టిఆర్ఎస్కెవి సంఘాలు కూడా పాల్గొన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేసినట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికులు ఎంతోమంది చనిపోయారన్నారు. జీవో నెంబర్ 252 ను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, భువనగిరి, చౌటుప్పల్ తదితర పట్టణాల్లో కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ చట్టాలతో కొంతమంది కంటే తక్కువ మంది కార్మికులు పనిచేస్తున్న సంస్థల నుండి తొలగించడం యాజమాన్యాలకు సులభం అవుతుంది అన్నారు. పదిమంది కంటే తక్కువ కార్మికులు పనిచేసే కంపెనీలలో వృత్తిపరమైన భద్రత ఆరోగ్య సంక్షేమము తదితర హక్కులను కోల్పోతామని కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్న సుమారు కోటి మంది కార్మికులు ఈ కోడుల కారణంగా నష్టపోతున్నట్లు కార్మిక సంఘాల నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగాలను చేస్తున్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తూ తక్కువ వేతనాలను తీసుకుంటున్నారు. లేబర్ కోడు ల కారణంగా వారు కూడా నష్టపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బిజెపి అధికారంలో లేని రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఇబ్బందులు పెట్టే చర్యలకు కేంద్ర ప్రభుత్వము పాల్పడుతుందని దుయ్యబట్టారు. నిరంకుశ విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక నాయకులు అన్నారు. దేశ ప్రజల, కార్మికుల భవిష్యత్తును కార్పొరేటర్లకు తాకట్టుపెట్టే పాలనను సాగిస్తున్నందున అందుకు వ్యతిరేకంగా అంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు.

ఈ నేపథ్యంలోనే బుధవారము వామపక్షాల పార్టీల నాయకులు, ప్రజాతంత్ర, సెక్యులర్ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు. ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న కార్మికుల కృషి ఫలితంగానే యాజమాన్యాలు లాభాలు గడిస్తున్నాయి. ధనవంతులుగా ఎదుగుతున్నారు. పరిశ్రమలు, వివిధ ఉత్పత్తులకు సంబంధించిన ప్రైవేట్ సంస్థలు పెద్ద మొత్తంలో ఉత్పత్తులు సాధిస్తూ లాభాలు గడిస్తున్నాయి. ఈ క్రమంలోనే సదరు సంస్థలకు మంచి పేరు వస్తుంది. దీని వెనక లక్షలాదిమంది కార్మికులు చేసిన కృషి అని చెప్పక తప్పదు. అలాంటి కార్మికుల హక్కులను కాలరాస్తూ నల్ల చట్టాలను అమలు చేస్తూ కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు సాగించేందుకు వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతున్నాయి.

## ఎన్నికల కోలాహాలం

**(మొదటి పేజీ తరువాయి..)**

పెరుగడంతో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో 352 స్థానాలకు ఎన్నికలను నిర్వహించనున్నారు. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో గతంలో 175 ఎంపిటిసి స్థానాలు ఉండగా అదనంగా మరో స్థానం పెరుగడంతో 176 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలను నిర్వహించనున్నారు. యాదాద్రి జిల్లాలో నూతనంగా మోత్కూరు మండటంలోని పాటిమట్ల ఎంపిటిసి స్థానాన్ని ఎంపిక చేస్తూ ప్రకటించారు. ఈ ఎంపిటిసి పరిధిలో పాటిమల్ల, సదర్శాపురం గ్రామాలను కలిపి ఎన్నికలను నిర్వహించనున్నారు. అదే సూర్యాపేట జిల్లాలో 2019లో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో 235 స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ప్రతి మండలంలో 5 ఎంపిటిసి స్థానాలకు తగ్గకుండా ఉండేలా ఎన్నికల కమీషన్ ముసాయిదాను విడుదల చేసింది. నల్లగొండ జిల్లాలో రెండు మండలాలు నూతనంగా ఏర్పడ్డాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొన్ని మండలాల్లో ఎంపిటిసి స్థానాలను తొలగించి కొత్త మండలాలకు కలిపారు. మరొకొన్నింటిని సర్దుబాటు చేశారు. ఇంకోన్నింటిని తొలగించారు. నల్లగొండ జిల్లాలో అత్యధికగా మిర్యాలగూడ మండంలో అత్యధికంగా 19 ఎంపిటిసి స్థానాలు ఉండగా, భువనగిరి జిల్లా పరిధిలోని వలిగొండ మండలంలో 17 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. కాగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 17 మండలాల పరిధిలోని 427 గ్రామ పంచాయతీల్లో 2017 జనాభా లెక్కల ప్రకారం 7,70,833 మంది జనాభా ఉండగా, అందులో 3,90,492 మంది పురుషులు, 3,80,341 మంది స్త్రీలు, ఎస్సీ కేటగిరి కింద 1,36,108 మంది జనాభా ఉండగా, అందులో 68,958 పురుషులు, 67,150 మంది స్త్రీలు ఉన్నారు. ఎస్టీ జనాభా కింద 43,756 మంది ఉండగా అందులో 22,671 మంది పురుషులు, 21,085 మంది స్త్రీల చొప్పున కలిగి ఉన్నారు. ఇదే జనాభా గణాంకాల లెక్కలపై త్వరలో జరుగనున్న ఎంపిటిసి, జెడ్పీటిసి, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపిటిసిల డీ-లిమిటేషన్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామాల్లో ఒక్క సారిగా ఎన్నికల వాతావరణం వేడెక్కినట్లు కన్పిస్తుంది.

# భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

పూర్తి చేయాలని, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా సోక్ పిట్ల నిర్మాణం చేపట్టాలని ,ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఇచ్చేందుకు అంచనాలు రూపొందించాలన్నారు. వనమహోత్సవం లో భాగంగా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఆగస్టు 15 నాటికి మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలని, ఇందుకు గాను ఈ నెలాఖరులోపు గుంతలు తవ్వడాన్ని పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే ఉద్యాన తోటల పెంపకంలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన 3 వేల ఎకరాల లక్ష్యానికి గాను, ఇప్పటివరకు 1237 ఎకరాలు మాత్రమే గుర్తించడం జరిగిందని, సన్న,చిన్నకారు రైతులు తోటలు పెంచుకునేలా గుర్తించి తక్కిన లక్ష్యాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.

ఈ సమావేశంలో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ , ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పేమెంట్లు తదితరు అంశాలపై సమీక్షించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు ,గృహ నిర్మాణ పిడి రాజకుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు హాజరయ్యారు .



## భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలి

### యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు

**మోటకొండూర్ జులై 9 ప్రభాతవార్త**

భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పాత రికార్డుల ఆధారంగానే క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తులు పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు ఆయన బుధవారం మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు తాసిల్దార్ నాగ దివ్య తో మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖ స్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి సమస్య పరిష్కరించు టకు తగు సూచనలు సలహాలు తెలియ జేశారు. వచ్చిన ప్రతి దరఖాస్తు భూ భారతిలో తప్పక నమోదు చేయా లన్నారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. భూ భారతి , రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థా యిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరిం చేందుకు చూడాలన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్ర మంలో డిప్యూటీ తాసిల్దార్ జయలక్ష్మి, ఆర్ ఐ ఆసిఫ్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## హక్కులను హరించివేస్తున్న కేంద్రం

**కొత్తగూడెం, జూలై 9 ప్రభాతవార్త**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షణ, ప్రజా హక్కులను కాలరాస్తూ పాలనా సాగిస్తోందని, కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు, చట్టాలు అన్నివర్గాలకు గుదిబండగా మారుతున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. కేంద్రప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలు, కార్మికచట్టాల సవరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, ఫెడరేషన్ల ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటీ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు బుధవారం స్వచ్ఛందంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సమ్మె కేంద్రానికి గుణపాఠం కానుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వంగ వెంకట్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి, సిపిఎం, సిఐటియు నాయకులు ఏజే రమేష్, మధు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, న్యూ డిమోక్రసీ, మాస్ లైన్, ఇఫ్టూ, టియుసిఐ నాయకులు సంజీవ్, మల్లికార్జున్, సారంగపాణి, సురేందర్, యాకుబ్ శావళి, కెచ్చెల రంగయ్య, కందగట్ల సురేందర్, ఏఐటీయూసీ నాయకులు గొనె మని, విజయలక్షి ్మ, అమర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం

**హాలియా, ప్రభాతవార్త, జూలై 9:**
నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి సహకారం తో హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నాగార్జునసాగర్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అద్యక్షుడు మాల్ రెడ్డి భానుచందర్ రెడ్డి అద్యక్షతన బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం తరున్ గౌడ్, జిల్లా అద్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. అనంతరం ముఖ్య అతిథులను, నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజుని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు హరి ప్రసాద్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు ధీరావత్ హరినాయక్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీలు, నకిరేకంటి సైదులు, కమతం జగదీశ్వర్ రెడ్డి, ఐతగోని మధు, వసంత్ కుమార్, బాలకృష్ణ, సందీప్ రెడ్డి, నిడమనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొంగరాల జానయ్య,



త్రిపురారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెబోయిన వేణు గౌడ్, అనుముల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రెడ్ల నరసింహ, గుర్రంపూడు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త నాగరాజు, తిరుమలగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ సాయినాయుడు, పెద్దవూర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాకుల సాయికుమార్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దెల భాను, ముడి పవన్, జవ్వాజి మహేష్, ఉదయ్ యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్ల రద్దుకై ఐక్యంగా ఉద్యమిస్తాం:

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు**



**హాలియా, ప్రభాతవార్త, జూలై 9:** కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు కోడ్స్ ను రద్దు చేసే వరకు యావత్ కార్మిక వర్గం మొత్తం ఐక్యంగా ఉద్యమిస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం హాలియాలో సిఐటియు, ఐ ఎన్ టి యు సి, బి ఆర్ టి యు, ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్యక్రమాన్ని భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి రాస్తారోక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను సైతం కాలరాస్తూ బడా పెట్టుబడుదారుల కొమ్ము కాస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కనీస వేతనం 26,000గా నిర్ణయించి వెంటనే అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ధరల పెరుగుదలను నియంత్రించాలని, పెట్రోలియం ఉత్పత్తులు మరియు వంటగ్యాస్పై సెంట్రల్ ఎక్సైజ్ పన్నును తగ్గించాలన్నారు. ఆహార భద్రత చట్టాన్ని హామీ ఇవ్వాలని ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయాలని డిమాండ్ చేశారు. బి ఆర్ టి యు , ఐ ఎన్ టి యు సి, నాయకులు పొదిల శ్రీను అన్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు మరియు ప్రభుత్వ విభాగాల ప్రవేటికలను ఆపాలన్నారు విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలని విద్యుత్ ప్రైవేట్ కరణం ఆపాలని అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర ప్రకటించాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించాలని లేనిచో ఎంతటి ఉద్యమాయనకైనా సిద్ధమవుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో సిఐటియు, ఐ ఎన్ టి యు సి, బి ఆర్ టి యు నాయకులు రేబిల్లి వెంకటేశ్వర్లు, సయ్యద్ హుస్సేన్, ఏసోబు, చిరంజీవి, కాట్నం వెంకటయ్య, పొదిల వెంకన్న, కేశాని యాదయ్య, శ్రీను, బూరుగు వెంకన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు కోరే రమేష్, వర్షిత్, గోపి, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలి.

**పెద్దవూర జూలై 9 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కె బషీర్ అన్నారు. బుధవారం సీఐటీయూ అనుబంద సంఘాల ఆధ్వర్యంలో పెద్దవూర మండల కేంద్రం లో ధర్నా నిర్వహించారు. ఈసందర్బంగా బషీర్ మాట్లాడు తూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కెవిపిఎస్ జిల్లా నాయకులు చిరు నాగార్జున, దోరపల్లి మల్లయ్య, నాయకులు ఊరె ప్రభాకర్, బొడ్డు మల్లేష్, వెంకటయ్య, శ్రీను, వెంకటమ్మ, దుర్గయ్య, ఆశా వర్కర్లు,సీఐటీయూ అనుబంద సంఘాలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయం

**పెద్దవూర జూలై 9 ప్రభాతవార్త**



విద్యార్థులకు ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమని ఎంఈవో తరి రాము అన్నారు. మండల పరిధిలోని సంగారం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల సొంత ఖర్చులతో టై బెల్ట్, బ్యాడ్జి, నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు మండల విద్యాధికారి తరి రాములు చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికిషన్, సోలేటి ధనలక్ష్మి ౹, స్కూల్ చైర్మన్ పద్మమ్మ,, అంగన్వాడీ టీచర్ వసుంధర, ఆయా ఈదమ్మ,, బిక్షం సీఆర్పీఎస్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు బుద్ధవనంలో ధర్మ చక్ర ప్రవర్తన దినోత్సవం

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 9** నాగార్జునసాగర్ జులై 9: అంతర్జాతీయ స్థాయిలో నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధ వనములో గురువారం నాడు ధర్మ చక్ర ప్రవర్తన దినోత్సవ వేడుకలను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ నున్నారు. గయా లో సిద్ధార్థుడు జ్ఞానోదయం పొందిన తర్వాత బుద్ధుడు ఉత్తరప్రదేశ్లోని సారనాథ్ జింకల వనములో ఆషాడ పౌర్ణమి రోజున మొదటిసారిగా తన శిష్యులకు ఉపన్యాసాన్ని ఇవ్వడం జరుగు తుంది. బౌద్ధులు, బౌద్ధ అభిమానులు ఈరోజుని ఎంతో పర్వదినముగా భావించి బుద్ధుని జీవితంలో ముఖ్య ఘట్టాలలో ఒకటిగా ధర్మ చక్ర ప్రవర్తన దినోత్సవం గా జరుపుకుంటారు. బుద్ధవనం లో ఈ వేడుకను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి మహాబోధి బుద్ధ విహార బౌద్ధ బిక్షువులుతో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. నందికొండ మున్సిపాలిటీ ప్రజలు, బౌద్ధాభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుద్ధవనం నిర్వాహకులు కోరారు.



# సత్యనారాయణ స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు

**నాగార్జునసాగర్,. ప్రభాతవార్తజులై,9 :** నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీ లోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో గురువారం గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఆలయ అర్చకులు రాధా చార్యులు, రామాంజనేయా చార్యులు తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం నుండే విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణంతో పాటు ప్రత్యేకమైన పూజా కార్యక్రమంలు నిర్వహించనున్నారు. ఆదిశంకరాచార్య ఆదిగురువు వైష్ణవ మత విశిష్టార్వేత గీతాచార్యులు శ్రీకృష్ణుని ప్రబోదములపై ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రవచనములతో పాటు ఆచార్య సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

# కల్లుగీత కార్మికుడు మృతి

**....ప్రభాతవార్త కేతేపల్లి జూలై 9**



నల్గొండ జిల్లా కేతపల్లి మండలం చీకటి గూడెం గ్రామానికి చెందిన అల్దాస్ జానయ్య తండ్రి రామ నర్సయ్య 40 సంవత్సరాలు జానయ్య నిరుపేద కుటుంబం కల్లుగీత కార్మికుడు తాటి చెట్టు మీద కళ్ళు గీసుకున్న సమయంలో కాళ్లకు ఉన్న గుది ఊడడంతో పైనుంచి జారీ పడి అపస్మారక స్థితిలో వెళ్లి కిందకి వచ్చే సమయంలో తాటి చెట్టు నుండి పడిపోయి చనిపోవడం జరిగింది, అతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు, పోలీసు వారు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు,

# రైతాంగానికి మద్దతు ధర పెంచాలి

**సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు**



**కట్టంగూర్, జులై 9,.ప్రభాతవార్త** క్తేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిల భారత సార్వత్రిక సమ్మె సీఐటీయూ ఆధ్వర్యంలో జులై 9న కట్టంగూరు మండల కేంద్రం లో భారీ ర్యాలీ, సభ నిర్వహించడం జరిగింది ఈ సమ్మె కు ముఖ్య అతిథిగా హాజరైన ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు ర్యాలీలో పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను రాస్తూ కార్పొరేట్ కు అనుకూలంగా వ్యవహరించడంతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. విద్యుత్ సంస్కరణల చట్టం రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంగం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండాచేసి కార్మిక హక్కులను కాల రాస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్,మండల కన్వీనర్ పొడిచేటి సులోచన, భవన నిర్మాణం కార్మిక సంఘం మండల అధ్యక్షులు కత్తుల శంకర్, మత్స కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురారి మోహన్, ఆశ వర్కర్ జిల్లా కార్యదర్శి తవిటి వెంకటమ్మ, సీఐటీయూ కో కన్వీనర్ కట్ట బక్కయ్య, డ్రైవర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పొడిచేటి లింగరాజు, శ్రామిక మహిళా మండల కన్వీనర్ చెరుకు జానకి, హమాలీ ఐకేపీ మండల కార్యదర్శి గుడుగుంట్ల రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంగం మండల కార్యదర్శి జాల ఆంజనేయులు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గద్దపాటి సుధాకర్ మధ్యాహ్న భోజన మండల నాయకురాలు మాచర్ల యాదమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ముస్కు రవీందర్, పసుమిత్ర జిల్లా నాయకులు చెరుకు శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఊట్కూరు మల్లేష్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The general public are hereby informed that my client **L. Suresh kumar son of L. James** R/o quarter no; 111-77 survey colony Uppal, Ranga-Reddy Dist, Phone No: 9000589147 is the absolute owner and peaceful possessor of and extent of agricultural land of acre 1.22 guntas in survey no: 83/A. and further extent of acre 1.00 guntas in survey no: 83/A situated at toopranpet village choutuppal, mandal Nalgonda district having purchased the same under two different registered sale-deeds bearing document number 7202/16 dated 05-10-2016 & 7203/16 dated 05-10-2016 and till the purchase of the schedule property, he is in the possession and enjoyment of the same and the said property was purchased from Mr.chenchula laxmaiah and others who are the absolute owner of the said land having owned by ancestrol property vide proceeding no: B/5036/2012-13 dated 09-04-2013 issued by the tahsildar chotuppal, except my client no other person have any title or right over the said property's and this Declaration is given by my client, Declaring that till today his the absolute owner of the schedule property 1&2.
Any person having any rights tittle claim or interest of the said property by way of sale inheritance possession, succession, mortgage, lien, lease, gift or otherwise howsoever in respect of the same shall intimate the objection in writing to the under signed with supporting documents thereof within 14 days from the date of publication of this notice or else any such claims by anyone shall not be consider and shall be deemed to have been waived and/or abandoned and, my client shall proceed to consider conclude the negations and no claims shall be entertained. **SCHEDULE OF PROPERTY 1:** All that the extent of agricultural land of acre 1.00 guntas in survey no: 83/A situated at toopranpet village choutuppal mandal Nalgonda dist, suurounded by. BOUNDARIES AS FOLLOWS: NORTH : 20' Wide Road, SOUTH : Plywood Company, EAST : 40' Wide Road, WEST : Land in part of Sy No: 83/A. **SCHEDULE OF PROPERTY 2**: All that the extent of agricultural land of acre 1.22 guntas in survey no: 83/A situated at toopranpet village choutuppal mandal Nalgonda dist, surrounded by BOUNDARIES AS FOLLOWS: NORTH : 20' Wide Road, SOUTH : Plywood Company, EAST : Land in part of Sy No: 83/A, WEST : Land of kondi mallaiah.

**K. CHAKRAVARTHY (Advocate)**
OFF: Flat no:101,Srinivas Nilayam,
Sri Krishna Nagar, Safilguda,
Hyd-500056. **Mob: 9700449898.**

# నడిగూడెంలో సార్వత్రిక సమ్మె



***నడిగూడెం, జూలై 9, ప్రభాతవార్త:***

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. బుధవారం నడిగూడెం లో నిర్వహించిన గ్రామీణ సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెని ఉద్దేశించి గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాలని రద్దుచేసి, సమ్మె హక్కును రద్దుచేసి, రైతుల హక్కులను కాలరాస్తూ, ఉపాధి హామీ నిధులను కుదిస్తూ కార్మిక కర్షక కూలీల హక్కుల్ని కాలరాస్తుందన్నారు. కార్మికులంతా ఐక్యంగా సమస్యల సాధనకు ఉద్యమించాలన్నారు. ఈ సమ్మెలో రైతు సంఘం, సిఐటియు, గీత కార్మిక సంఘం, గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఫీల్డ్ అసిస్టెంట్ల మండల సంఘం, లిఫ్ట్ ఆపరేటర్ల సంఘం, కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు చిమట నాగరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లపు తిరుమలి, చిక్కుల ఉపేందర్, జిల్లా నాయకులు ఎస్కే మస్తాన్, వల్లెపు శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ లో యూనియన్ మండల అధ్యక్షుడు కోరుట్ల వెంకటేశ్వర్లు, లారీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు, లిఫ్ట్ ఆపరేటర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొరట్ల ప్రసాద్ ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్కే లతీఫ్ బాబు, రైతు సంఘం జిల్లా నాయకులు బీరవెల్లి సుధాకర్ రెడ్డి, రేఖ తిరుపయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కేశగాని భద్రయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు సంపత్ పిచ్చయ్య, ప్రజా సంఘాల వృత్తి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ దంపతులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి : శ్రీను

***నడిగూడెం, జూలై 9, ప్రభాతవార్త:***

కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఇటీవల నిర్వహించిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతుల పై ఇసుక, గంజాయి, లిక్కర్, పేకాట అడ్డగా మార్చిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను బుధవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా గుండు శీను మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే హయంలోనే ల్యాండ్, సాండ్,మైన్స్ గంజాయి, లిక్కర్ ఇతర మత్తు పదార్థాలకు కోదాడను అడ్డాగా మార్చిన ఘనత మాజీ ఎమ్మెల్యేకు దక్కుతుందని అన్నారు. ప్రతి పనిలో కమిషన్ల రూపంలో వసూలు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే ది అన్నారు. అభివృద్ధిలో కోదాడ, హుజూర్నగర్ అభివృద్ధి పదంలో దూసుకెళ్తున్నాయని ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ కు ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదని హెచ్చరించారు. దేశంలో 21000 వేల కోట్లతో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని, 9000 కోట్ల రూపాయలతో తొమ్మిది రోజుల్లో రైతు భరోసా వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, 54 లక్షల ఇళ్లకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశంలో మొదటి సంవత్సర కాలంలో 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు వేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని , కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడే లక్ష కోట్లతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు కూలటానికి ప్రధాన కారణం టిఆర్ఎస్ పార్టీ అని రాష్ట్రానికి సర్వనాశనం చేసి మిగులు రాష్ట్రం గా వున్న తెలంగాణగా దివాలా తీయించి ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీది అని అన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఎత్తివేయాలి

***మునగాల జులై 9 ప్రభాతవార్త***

కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక కర్షకులకు వ్యతిరేకంగాతీసుకువచ్చినాలుగు లేబర్ కోడ్ల ను తక్షణమే ఉపసంహరించుకొని 29కార్మిక చట్టాలను అమలు చేయాలని,కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలను అమలు కనీస వేతన చట్టంతో కార్మికుల పని భారం తగ్గించాలని డిమాండ్స్ తో బుధవారం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. సమ్మె పిలుపులో భాగంగా మండల కేంద్రంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఏఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం, ఆశ వర్కర్స్, మధ్యాహ్న భోజనం కార్మికులు, ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్, పెయింటర్స్ వర్కర్స్ యూనియన్, పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు కార్మికులు మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు, అనంతరం స్థానిక అండర్ పాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నందు నిర్వహించిన సభలో సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల. ప్రభాకర్ లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారులకు వచ్చి కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. కార్మికులు 100 సంవత్సరాలు పోరాడి త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు పరుస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల కడుపు కొడుతూ కార్మిక వర్గాల హక్కులను కాలరాస్తుందని అన్నారు. అన్ని రంగాలలో కార్మికులు కర్షకులు సంగటితమై బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు పరిచేంత వరకు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా



కమిటీ సభ్యులు బచ్చలకూర .స్వరాజ్యం, ఐజేయూ జిల్లా నాయకులు సిహెచ్ సీతారాం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రాఘవరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, దేవరం శ్యామ్, ఐఎన్ టియుసి నాయకులు అబ్బాస్, రైతు సంఘం నాయకులు చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి, షేక్ సైదా, దేవరం వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకాయల నాగరాజు, మండవ శ్రీను, కార్మిక సంఘాల నాయకులు మైసయ్య గౌడ్, షేక్ దస్తగిరి, నాగరాజు, వాణి, భాగ్యలత, మంగమ్మ, ఖాజాబీ, గురమ్మ, నాగార్జున, వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు



***అనంతగిరి జులై 09 ప్రభాత వార్త:***

ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని,మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏపీఎం లక్ష్మి ్మ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోనీ వివోఎలా ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి సంబరాలు నిర్వహించారు.దీనిలో భాగంగా ర్యాలీ నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ఏపీఎం లక్ష్మి ్మ హాజరై మాట్లాడారు మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని,తద్వారా ఊరంతా బాగుంటుందన్నారు.ప్రభుత్వాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు అనేక పథకాలు తీసుకొచ్చిందన్నారు.ప్రతి ఒక్క మహిళ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆదాయాన్ని పెంపొందించే కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఊరురా నిర్వహించేందుకు ముందుకు రావాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అందిస్తున్న అన్ని పథకాలను మహిళల పేరు మీదనే ఇస్తోందని,మహిళల పేరుపై పథకాలు మంజూరు చేయడం ద్వారా అవి దుర్వినియోగం కాకుండా సద్వినియోగం అవుతాయన్నారు.మహిళా శక్తి సంబరాల యొక్క ఉద్దేశాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలని ఏపిఎం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివోఏలు, ఓబి,వివోఓవిలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు అందించాలి

***మునగాల జులై 9 ప్రభాతవార్త***

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలాని ఉద్యాన శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ బి బాబు అన్నారు.మండలం పరిధిలోని మాధవరం గ్రామం ఉన్న పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పెంచుతున్న ఆయిల్ పామ్ నర్సరి ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ నర్సరికీ ఎక్కడి నుండి మొలకలు తెచ్చారాని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకం లో తీసుకుంటున్న జాగ్రత్తలను, మెలుకువలు తదితర అంశాల పైన క్షుణం గా పరశీలించారు. నాణ్యత లేని మొక్కలను గుర్తించి నర్సరీ లోనే కాల్చి వేయాలని తెలిపారు. రైతులకు ఆరోగ్యాకరమైన, నాణ్యమైన, మొక్కలను సరఫరా చేసినట్టు అయితే మంచి దిగుబడులు సాధిస్తారని అన్నారు. మొక్కల పెంపకం లో అలసత్వం వహించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య, సాంకేతిక ఉద్యాన అధికారి మహేష్, పతంజలి డి జి ఎం బి యాదగిరి, మేనేజర్ జె హరీష్, నర్సరీ ఆఫీసర్ స్రవంతి, పాల్గొన్నారు.




# మండలంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు



***నడిగూడెం, జూలై 9, ప్రభాతవార్త :***

మండలంలోని రత్నవరం, రామాపురం, నడిగూడెం, సిరిపురం, వల్లపురం తదితర గ్రామాలలో బుధవారము ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలలోపు బాలికలతో సంఘాలను ఏర్పాటు చేయాలని ఏపీఎం రామలక్షి ్మ కోరారు. 60 సంవత్సరాల పైబడిన వృద్ధులతో సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. బ్యాంకు రుణాలు, శ్రీనిధి రుణాల ద్వారా మహిళా సంఘాల సభ్యులను ఎంటర్ప్రె నర్లుగా తయారు చేయాలన్నారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి ఎంతమంది సభ్యులు సంఘాలలో చేరారు, చేరని వారు ఎంతమంది తదితర వివరాలను సేకరించాలన్నారు. సంఘాలలో చేర్పించాలన్నారు. వికలాంగులతో సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో నిరక్షరాస్యుల ను గుర్తించి చదవడం రాయడం నేర్పించాలన్నారు. శ్రీనిధి ద్వారా రుణాలు పొంది సభ్యులు ఎవరైనా మృతి చెందితే రెండు లక్షలు రూపాయలు బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. సంబరాలను ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీల ముసాయిదా ప్రకటన

***నడిగూడెం, జూలై 9, ప్రభాతవార్త:***

ఎంపీటీసీ స్థానాల ముసాయిదా ప్రకటించారు. బుధవారం ప్రకటించిన ముసాయిదాపై అభ్యంతరాలను స్వీకరించారు. జిల్లాలో ఎంపీటీసీ స్థానాలు 235 ఉన్నాయి. ఈ స్థానాలు యధావిధిగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీల పునర్విభజనకు రాష్ట్ర ప్రభుత్వము షెడ్యూల్ విడుదల చేసింది. ఒక్కొక్క మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాలకు తగ్గకుండా పునర్వ్యవస్థీకరించాలని పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యంతరాలను స్వీకరించిన అనంతరము ఈనెల 10, 11 తేదీలలో పరిష్కరించి సవరించనున్నారు. తుది జాబితాను ఈ నెల 12న ప్రకటిస్తారు. జిల్లాలో కొత్తగా మండలాలు ఏర్పాటు చేయకపోవడం తో ఎంపీటీసీ స్థానాల సంఖ్యలో మార్పు జరగలేదు. 235 ఎంపీటీసీ స్థానాలు యధావిధిగా ఉన్నాయి.

# దరఖాస్తుల విచారణ


***నడిగూడెం, జూలై 9, ప్రభాతవార్త:***

కొత్తగా రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులపై విచారణ కోదాడ డివిజన్ పరిధిలో కొనసాగుతుంది. అధికారులు రెండు మూడు రోజుల్లో విచారణ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కోదాడ డివిజన్లో 30,500 దరఖాస్తులు రాగా వాటిలో 2100 దరఖాస్తులు వివిధ కారణాలతో తిరస్కరించారు. 1200 దరఖాస్తులపై విచారణ చేస్తున్నారు. ఈనెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి చేతుల మీదుగా తిరుమలగిరి మండల కేంద్రంలో జరగనుంది. అందులో భాగంగానే దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేశారు. అదేవిధంగా కోదాడ డివిషన్లో భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను కూడా ఆగస్టు15 లోపు పూర్తి గా వించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

# కార్మిక హక్కులను హరించే జీవోలను వెంటనే రద్దు చేయాలి

రామన్నపేట, జూలై 9 ప్రభాతవార్త

సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె నరసింహ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా మండల కేంద్రంలో బైక్ ర్యాలీని నిర్వహించి అనంతరం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు మారుస్తూ జీవో నెంబర్ 282 జీవోను తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని, వాటిని కార్మికులు ఐక్యంగా పోరాడితిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.కార్మిక చట్టాలను యధావిదంగా కొనసాగించాలని కనీస వేతనం 26 వేలు, అలాగే కనీస పెన్షన్ నెలకు 5000 ఇవ్వాలని ప్రభుత్వ రంగస్థలంను పరిరక్షి ంచాలని ప్రభుత్వ రంగస్థలం 100!! విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. . ఈ



కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు శివరాత్రి సమ్మయ్య, బత్తుల సత్తయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కందుకూరి దుర్యోధన, పెండెం నరసింహ రైతు సంఘం నాయకులు ఊట్కూరి కృష్ణ, సిహెచ్ మల్లేశం, హమాలి కార్మికులు తోటకూరి అంజయ్య ,మోటె నగేష్, బండ స్వామి, అచ్చాలు, గొరిగె రవి, జగన్నాథం, కళ్లెం యాదగిరి , సుప్పరి స్వప్న అచ్చాలు, కొండే పరశురాములు , చిందం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రైవేటీకరణ ఆపాలి

గుండాల , జులై 9 ప్రభాతవార్త

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు,సిపిఐ గుండాల మండల కార్యదర్శి అనంతుల రామచంద్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగాగుండాల బస్టాండ్ చౌరస్తాలో గంటసేపు రాస్తారోకో నిర్వహించి మండల తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రంఅందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాద,కార్పొరేట్ల అనుకూల విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు.గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు..ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని,రైతులు పండించిన ప్రతి పంటకు కేంద్రం గిట్టుబాటు ధరల చట్టం చేయాలని,ఉపాధి హామీ పథకం పనుల్లో కార్మికుల కనీస రోజు కూలి 600 రూపాయలు,పని దినములు 200 రోజులకు పెంచాలని అన్నారు.ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని,గ్రామ



పంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలని,కార్మికుల కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి కనీస వేతనం అమలు చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వెల్ఫేర్ కార్డులను వెంటనే విడుదల చేయాలని,పెండింగ్లో ఉన్న క్లైమ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు

# విద్యార్థి దశ నుండే ఉత్తమ లక్షణాలను అలవర్చుకోవాలి

భువనగిరి రూరల్ జులై 9 ప్రభాతవార్త

:విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉత్తమ లక్షణాలు పెంపొందించుకోవాలని భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి ఎం కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని జీనియస్ పాఠశాలలో జరిగిన ఇన్వెస్ట్ చర్ సెర్మని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు పాఠశాలలో విద్యార్థుల ఓటింగ్ ద్వారా ఎన్నికైన పాఠశాల హెడ్బాయ్, హెడ్ గల్, కెప్టెన్, వైస్ కెప్టెన్లుగా ఎన్నికైన విద్యార్థులకు సాచెసు, బ్యాడ్జెస్ అందజేసి అభినందించారు.విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజానికి, ఉపయోగపడే విధంగా ఎదగాలని అన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు చెడు మార్గాన్ని కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకున్నప్పుడే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యను బోధించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని



కోరారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి, డైరెక్టర్ తోట శ్రీధర్ లు వారిని శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ,ప్రిన్సిపల్ బి స్వర్ణలత , వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 4 లేబర్ కోడ్ లు రద్దు చేసే వరకు ఉద్యమిస్తాం

### కార్మిక సంఘాల డిమాండ్..దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా


### భువనగిరిలో కార్మికుల భారీ ర్యాలీ

భువనగిరి రూరల్ జూలై 9 ప్రభాతవార్త

: ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం భువనగిరి పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద నుండి రైతు బజార్ ప్రిన్స్ చౌరస్తా వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను 4కోడ్ లుగా చేయడం వల్ల అన్ని రంగాల కార్మికులకు ఉద్యోగ భద్రత, పని భారం పెరిగి యాజమాన్యాలకు బానిసలుగా వేట్టి చాకిరి చేసే విధంగా ఉన్నాయని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు కార్మికులకు ఇచ్చిన హామీలు మర్చిపోయి ప్రజల పైన కార్మిక వర్గం పైన నిత్యం ధరలు పెంచుతూ అధిక భారం మోపుతున్నదని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనె నిర్ణయిం అమలు కావడం లేదని వారు ఆరోపించారు



## భువనగిరి వార్త



## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి మేలు చేయడమే లక్ష్యం

రామన్నపేట, జూలై 9 ప్రభాతవార్త

ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలకతీతంగా ప్రతి పేదవారికి మేలు చేయడమే లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని సిరిపురం, కొమ్మాయిగూడం, దుబ్బాక ,మునిపంపుల, పల్లివాడ, ఎన్నారం, కుంకుడు పాముల గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలోని పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతుందని, ప్రజా రంజకమైన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఇందిరమ్మ ఇల్లు వస్తున్నాయని, గత బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండలానికి ఒక్క ఇల్లు కేటాయించిన పాపాన పోలేదని, ఇప్పటికైనా గత టిఆర్ఎస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నిదాన పెల్లి తాజా మాజీ సర్పంచ్ గుత్తా నర్సిరెడ్డి, పున్న జగన్మోహన్, రామిని రమేష్, ఎండి అక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన



## మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి

బీబీనగర్, జూలై 9 ప్రభాతవార్త

మండలంలోని రావి పహాడ్ తండా కు చెందిన భాను నరేష్ నాయక్ మంగళవారం ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టింది మృతిచెందగా బుధవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బానోతు నరేష్ నాయక్ మృతదేహానికి పూలమాలు చేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు బొక్క జైపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపి కొంతం లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు పంజాల సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పాముకాటుతో యువతి మృతి

బీబీనగర్, జులై 9 ప్రభాతవార్త

యువతి మృతి చెందిన సంఘటన మండలంలోని రహీం ఖాన్ గూడెం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. సీఐ ఎం. ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గంగదారి ఉమ కూలి పని నిమిత్తం గ్రామానికి దగ్గరలో ఉన్న పౌల్ట్రీ ఫామ్ వెళ్లగా, ప్రమాదవశాత్తు పాము కాటుకు గురై మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు గంగ దారి ఉపేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కార్మిక ప్రజా రైతాంగ వ్యతిరేక విధానాలను రద్దు చేయాలి



*చింతపల్లి,9జూలై,ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజా రైతాంగ వ్యతిరేక విధానాలను రద్దు చేసుకోవాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 18గంటల కార్మికుల పనిని తగ్గించాలని 8గంటల పని కావాలని ఆనాడు యాజమాన్యంతో పోరాడి 44 కార్మిక చట్టాలలోని 29చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా తొలగించి 4కోడ్లుగా విభజించి అమలు జరపాలని చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని,స్కీంవర్కర్లకు అంగన్వాడీ,ఆశా, మద్యాహ్న భోజనం, గ్రామపంచాయతీ, మెడికల్,కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనంరూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని,సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని,సంఘటిత అసంఘటిత కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టడానికి ప్రభుత్వం తీసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని మండిపడ్డారు.ప్రతి కార్మికునికి నెలకు 5 వేల రూపాయల పింఛన్,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు.తదితర డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య,సహాయ కార్యదర్శి ఉజ్జయిని అంజల్‌రావు,ఏఐటియుసి మండల అధ్యక్షుడు మాడుగుల సైదులు, వేముల బుచ్చయ్య,ఇద్ది రాములు,శ్రీశైలం, కంబాలపల్లి లక్ష్మయ్య,అబ్బాయి రాములు,యాదయ్య, నర్సమ్మ,జంగమ్మ,భారతమ్మ,కృష్ణమ్మ, సాలమ్మ, యాదమ్మ,జంగయ్య,వెంకటయ్య,వెంకటమ్మ,రజిత,లక్ష్మమ్మ,శేఖర్, జనార్థన్, పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి

## .నలపరాజు రామలింగయ్య



*చండూరు,9జూలై,ప్రభాతవార్త:*

కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా చండూరు మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య మాట్లాడుతూపోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికులకు చట్టబద్ధమైన కనీసవేతనం,సామాజికభద్రత ప్రయోజనాలను ఉల్లంఘిస్తున్నారని, వివిద రంగాల్లో పనిచేస్తున్న కార్మికులచే వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలేదని అన్నారు.కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు ఎల్ఐసికి అప్పజెప్పే ప్రయత్నాలు ఉపసంహరించుకోవాలని,సంక్షేమ బోర్డులో పెండింగ్ ధరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న,జిలాలన సహాయకార్యదర్శి బరిగెల వెంకటేష్,భవన నిర్మాణ కార్మికసంఘం మండల అధ్యక్షుడు భూతరాజు శ్రీను,జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నవీన్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్;సివిల్‌సప్లై హమాలీ కార్మికులు కుక్కల నాగార్జున,కావలి శీను,గంటకంపు ధర్మ,నీలకంఠ నాగరాజు.కళ్లెట్ల నరసింహ,ఎలవర్తి లింగయ్య,చెరకు లింగస్వామి,బరిగెల జనార్థన,నాగేంద్రబాబు,కావలి గోపి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## .మాజీ ఎంపిటిసి చిలువేరు విష్ణు



*మర్రిగూడ,9జూలై,ప్రభాతవార్త:*

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని దామర భీమనపల్లి మాజీ ఎంపిటిసి చిలువేరు విష్ణు ఉపాధ్యాయులను కోరారు.బుధవారం ఆయన ఆ గ్రామంలోని జెడ్పీ ఉన్నత, పాఠశాలను,ప్రాథమిక పాఠశాలను గ్రామ విద్యార్థి,యువజన నాయకులతో కలిసి సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు తన సొంత ఖర్చులతో చికెన్ బిర్యాని భోజనాన్ని అందించారు.వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, తాను అండగా ఉంటాననని,సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.బాలికలకు మరుగుదొడ్లు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ,సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేవిదంగా కృషి చేస్తానన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని,తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యపెంచి నాణ్యమైన విద్యకు పోరాటాలు నడపడమే తన లక్ష్యమని అన్నారు. తల్లిదండ్రులు అధిక ఫీజుల భారంతో ప్రైవేట్ పాఠశాలలకు తమ పిల్లలను పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల విద్యాభివృద్ధికి3 కృషి చేయాలని కోరారు.పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంఈవో బిట్టు శ్రీనివాస్ విద్యార్థులపట్ల పర్యవేక్షణ లోపించిందని,ప్రభుత్వ నియమనిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా పాఠశాలకు రావడం విడ్డూరంగా ఉందన్నారు.ఇదేవిదంగా వ్యవహరిస్తే విద్యావ్యవస్థ భ్రష్టు పట్టే ప్రమాదంఉందని ఆవేధన వ్యక్తం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.తాను విద్యార్థులకు భోజనం వండించి వడ్డించడానికి ఇన్చార్జ్ ప్రధానోపాద్యాని అనుమతి తీసుకున్నానని విష్ణు తెలిపారు.కాగా తనతో ఎలాంటి అనుమతి విషయాలను ఎవరూ తెలియజేయలేదని ఎంఈవో శ్రీనివాస్ ప్రభాతవార్తతో వివరణ ఇవ్వడం కొసమెరుపు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నడిమింటి శ్రీను,నడిమింటి రవి,చిలివేరు గిరి,భద్రగోని శ్రీకాంత్,నడిమింటి జగదీష్,కర్నాటి వీరేషగౌడ్,,చెక్క రమేష్,కర్నాటి శివగౌడ్,జిల్లా స్వామి,జిల్లా బాలాజి,కర్నాటి నాగరాజుగౌడ్,సయ్యద్ బాబర్,శివరాం,చిలివేరు అనిల్ కుమార్,బెల్లంకొండ రాకేష్‌గౌడ్,పవన్;గొడ్డటి నర్సింహ,ఎల్గపల్లి మారయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలి

*చింతపల్లి,9జూలై,ప్రభాతవార్త:*

పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం టిఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షుడు సిలువేరు నారాయణ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో యుటిఎఫ్ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. బిఈడి అర్హత కలిగిన ఎస్జీటి ఉపాధ్యాయులకు కూడా పిఎస్ హెచ్‌ఎం ప్రమోషన్‌లకు అర్హత కల్పించాలని,2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయుటకు విద్యార్థుల సంఖ్య పెంపొందించుటకు పాఠశాలల్లో తగు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు మండలంలోని తీదేడు,గడియగౌరారం,చింతపల్లి,



కుర్మేడు ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు చేశారు..ఈ కార్యక్రమంవలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి,ముసుగు ఆనంద్‌బాబు,జిల్లా నాయకులు గనిమల్ల శ్రీరాములు,గోన దేవకుమార్,మండల సీనియర్ నాయకులు ఇరిగి స్వామి,మోహన్, శ్రీరాములు, హనుమంతు, చిన్న ,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.




# టిబి వ్యాధిపై అవగాహన



*కొండమల్లేపల్లి,8జూలై,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని జేత్యతండా,బాపుజీ నగర్‌లలో టిబి ముక్తు భారత్ 100 రోజులలో భాగంగా మంగళవారం గ్రామప్రజలందరికీ టిబి లక్షణాల గురించి కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అవగాహన కల్పించారు.టిబి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి ఎక్స్‌రే,తెమడ పరీక్షలకు ఏరియా ఆసుపత్రి దేవరకొండకు పంపించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సుగుణాబాయి, ఎంఎల్ హెచ్‌సి తేజస్విని,సిస్టర్స్ సునిత,పద్మ,ఆశావర్కర్లు యాదమ్మ, రేజి,శారద,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నారైకు సన్మానం



*మర్రిగూడ,9జూలై,ప్రభాతవార్త:*

మేటి చందాపురం పరిధిలోని ఇందుర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యావలంటరీని నియమించి మూడు సంవత్సరాలుగా వేతనం అందిస్తున్న ఇందుర్తి గ్రామానికి చెందిన ఎన్‌ఆర్ఐ కుంభం శ్రీనివాస్‌రెడ్డిని ఆ పాఠశాల విద్యార్థులు బుధవారం ఘనంగా సన్మానించారు.అదే పాఠశాలలో పూర్వ విద్యార్థి అయిన శ్రీనివాస్‌రెడ్డి పాఠశాలకు అన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. ప్రతి విద్యార్థి ఉన్నతశిఖరాలను అధిరోహించేవిదంగా ఇష్టపడి చదవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు బి.శ్రీశైలం, ఉపాద్యాయురాలు స్వప్న,మాజీ సర్పంచులు చెరుకు లింగంగౌడ్, లక్ష్మీప్రసన్న రవి,తాజా మాజీ ఎంపిటిసి ఊరుపక్క సరిత నగేష్,అయితగోని అశోక్,యాదగిరి, యాసిన్, గణేష్,రవి,హుస్సేన్, భిక్షం,అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గౌడసంఘం అధ్యక్షులుగా చంద్రశేఖర్ గౌడ్



*చండూరు రూరల్,9జూలై,ప్రభాతవార్త:*

అఖిల భారత గౌడ సంఘం మండల అధ్యక్షునిగా చండూరు మండలంలోని పుల్లెంల గ్రామానికి చెంది వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్ నియమితులయ్యారు.ఈ మేరకు బుధవారం తెలంగాణరాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల వేములయ్యగౌడ్ నియామక ప్రతాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వేములయ్యగౌడ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో గౌడ సామాజికవర్గానికి సంబంధించిన గీతకార్మికులకు అండగాఉంటూ ,యువతను విద్యావంతులుగా తీర్చిదిద్దేవిదంగా ప్రోత్సహిస్తూ వారికి వెన్నంటే ఉంటూ సహాయ సహకారాలు అందిస్తూ ,అఖిల భారత గౌడ సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి గౌడ సామాజికవర్గంతో కలిసికట్టుగా ఉంటూ అభివృద్ధి పథంలో నిడిపించేవిదంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చౌట బాలరాజ్‌గౌడ్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అయిలి మల్లిఖార్జున్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి ఆదేశాలతో కదిలిన జిల్లా యంత్రాంగం**

**ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నార్కెట్పల్లి ప్రభాతవార్త జూలై 9** తమ గ్రామంలోని పాఠశాలలు అభివృద్ధి పరచాలని విద్యాభివృద్ధి సమితి సభ్యులు రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు సినిమా దగ్గరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విన్నవించగా ఆయన వెంటనే స్పందించి ఇచ్చిన ఆదేశాలతో జిల్లా యంత్రాంగమంతా కదిలి వచ్చింది. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్పల్లిని సందర్శించారు. స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్పల్లి సభ్యు లు రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని హైదరాబాదులో కలిసి దాదాపు 70 సంవత్సరాల చరిత్ర కలిగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్పల్లికి సరైన బిల్డింగ్ లేదని, నాలుగు గదులు కూలిపోయే స్థితిలో ఉన్నవని, అమ్మాయిలకు సరైన టాయిలెట్స్ లేవని కాంపౌండ్ వాల్ తగిన ఎత్తులో లేకపోవడం వల్ల అనేకమంది అసాంఘిక శక్తులు రాత్రి వేళల్లో ,సెలవు దినాల్లో పాఠశాల లోపలికి ప్రవేశించి పాఠశాలకు చాలా నష్టం కలిగిస్తున్నారని తెలియజేయడంతో పాటు, పాఠశాల ఇటీవల ప్రజల విశ్వాసాన్ని బాగా చూరగొన్నదని, ఈ సంవత్సరం కొద్ది రోజుల్లోనేదాదాపు 150 మంది కొత్త విద్యార్థులు చేరారని, ప్రస్తుతము తరగతి గదులు లేక, టాయిలెట్స్ లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని వెంటనే నిధులు మంజూరు చేయించి విద్యార్థులకు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని మంత్రి కి విజ్ఞప్తి చేయగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పాఠశాలను సందర్శించి, బిల్డింగ్ పరిస్థితిని ఇతర సౌకర్యాలను గురించి తెలుసుకొని అవసరమైన వాటిని మంజూరు చేయవలసినదిగా ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి బుధవారం మధ్యాహ్నం పాఠశాలను ఇంజనీర్ల బృందంతో కలిసి సందర్శించి పాఠశాల బిల్డింగ్ పరిస్థితిని, టాయిలెట్స్ పరిస్థితిని, ప్రహరీ గోడ ఎత్తు పెంచవలసిన పరిస్థితిని గుర్తించి ఎస్టిమేషన్ తయారు చేయవలసినదిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పాఠశాలలో కొత్తగా దాదాపు 150 మంది విద్యార్థులు చేరడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ గారు పేర్కొంటూ ఇందుకోసం కృషి చేసిన హెడ్మాస్టర్ ను, టీచర్లను అభినందించారు. కలెక్టర్ గారు దాదాపు పావు గంట సమయము పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. హిందీ, ఇంగ్లీష్ భాషల్లో సాహిత్యం గురించి ఉచ్చారణ గురించి, జీవశాస్త్రములో జన్యు మార్పుల గురించి విద్యార్థులతో చర్చించారు. కలెక్టర్ ప్రశ్నలకు విద్యార్థులు చక్కగా సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులకు కలెక్టర్ గారు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ బి. భిక్షపతి గారు, నిజాందిది డీఈఈ శైలజ,మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. రాములు పాల్గొన్నారు. నార్కట్పల్లి పాఠశాలలోని దుస్థితిని గమనించి పాఠశాలకు అవసరమైన సౌకర్యాలనన్నింటినీ మంజూరు చేసి పిల్లలకు అన్ని సౌకర్యాలతో కూడిన మంచి పాఠశాలను నిర్మిస్తానని హామీ ఇచ్చిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్పల్లి,గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు. పేద పిల్లల పట్ల, పేద పిల్లల చదువు పట్ల మంత్రి గారికి ఉన్న ప్రేమ మరొకసారి రుజువైందని స్వాన్ ప్రతినిధులు తెలియజేశారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి : సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి

*చిట్యాల, జులై 9, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు రకాల లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ చిట్యాల మండల కేంద్రంలో బుధవారం నాడు సిఐటీయు ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కనక దుర్గ సెంటర్ లో జరిగిన సభలో మాట్లాడుతూ కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా పన్నెండు గంటల పని దినాలు తీసుకురావడం అంటే యాజమాన్యాలకు, పెట్టుబడి దారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం లో మోడీ బాటలోనే




రేవంత్ రెడ్డి సర్కారు ప్రయాణం చేస్తున్నదని విమర్శించారు. జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం నాయకులు ఐతరాజు నర్సింహా,అరూరి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, డివైయఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు దాడి అరుణ, పైళ్ల పద్మ, ఆశా వర్కర్ల సంఘం నాయకులు జయమ్మ, మంకాల పద్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏనుగు వెంకట్ రెడ్డి, రుద్రవరం నర్సింహా, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మంకాల బాలమ్మ, లింగయ్య, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏళ్ల మారయ్య, కల్లూరి నారాయణ రెడ్డి, లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అజీజ్,ఐడియల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పబ్బు స్వామి, నాగయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వడ్డెపల్లి శంకర్, సుక్క నర్సింహా, హమాలీ సంఘం నాయకులు దూడెల యాదయ్య, మల్లేశం,వి ఓ ఏ ల సంఘ నాయకులు లక్ష్మి ,ది క్లాత్ అండ్ రెడిమేడ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మోహన్ రెడ్డి, అజీజ్, ప్రైవేటు ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ నాయకులు బరాల స్వామి,బద్దుల రమేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులు మూడు వర్గాలుగా విభజించాలి!! జిల్లా కలెక్టర్ త్రిపాఠి

*నార్కట్పల్లి, జూలై 9, ప్రభాతవార్త :*

భూ భారతి పథకంలో వచ్చిన దరఖాస్తులన్నింటినీ సాదాబైనామాలు, తిరస్కరణకు గురైనవి, అంగీకరించినవి అనే మూడు వర్గాలుగా విభజించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి త్రిపాఠి ఆదేశించారు. ఈ మూడు వర్గాల వివరాలు ప్రతిరోజూ స్ప్రెడ్‌షీట్ రూపంలో సమర్పించాలని స్పష్టం చేశారు. బుధవారం నార్కెట్‌పల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయానికి మీసేవ కేంద్రం ద్వారా వచ్చిన రేషన్ కార్డుల యూనిట్లు, దరఖాస్తులను ఆర్ఐ లాగిన్ ద్వారా పరిశీలించారు. అలాగే, రేషన్ కార్డులపై తీసుకున్న చర్యలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్, ఆర్ఐలకు భూ భారతి దరఖాస్తుల పరిశీలన, పరిష్కారంపై స్పష్టమైన మార్గనిర్దేశాలు చేశారు. అంతకుముందు మీ సేవ కేంద్రానికి వెళ్లి ధ్రువపత్రాల కోసం వచ్చిన దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఫీజులు వసూలు చేయాలని మీసేవ ఆపరేటర్‌ను ఆదేశించారు. తరువాత ఆమె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థుల చదువు, సౌకర్యాలు, పరిశుభ్రతపై సమీక్ష చేశారు. నాలుగు తరగతి గదులకు మరమ్మతులు అవసరంగా గుర్తించి, ఆధునీకరణ చేయాలని ఆదేశించారు. బాలురు, బాలికల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతు మిత్ర ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని, గోడౌన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. అన్ని రకాల ఎరువులను ఆన్లైన్లో నమోదు చేసి మాత్రమే అమ్మాలని, ఆఫ్లైన్ విక్రయాలను నిషేధించాలని ఆదేశించారు. అధిక ధరలకు విక్రయిస్తే చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిఈఓ భిక్షపతి, డిఎస్ఓ వెంకటేశం, మత్స్య శాఖ ఏడి చరిత, నార్కెట్‌పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఆర్ఐ తరుణ్‌తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ పథకాలను మహిళలకు వివరించాలి

**మహిళా శక్తి సంబరాల్లో డీపీఎం మోహన్ రెడ్డి**



**కట్టంగూర్, జూలై 9,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డిపిఎం మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఐటిపాములలో ఇందిర మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహిళల కొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా అందిస్తున్న స్కీమ్స్ ప్రమాద బీమా, లోన్ బీమా, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, స్కూల్స్ రిపేర్ మరియు స్కూల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్, గ్యాస్ సబ్సిడీ, ఫ్రీ బస్సు, మహిళా క్యాంటీన్స్, మండల సమాఖ్య లకు మరియు జిల్లా సమాఖ్యలకు బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకులు తదితర స్కీములు గ్రామస్థాయిలో ఉన్న అన్ని సంఘాల సభ్యుల వరకు చేరేలా గ్రామ సంఘం సభ్యులు సిబ్బంది బాధ్యత తీసుకోవాలన్నారు. అదే విధంగా మండల సమాఖ్య అధ్యక్షురాలు, మాజీ ఎంపిటిసి అయితగోని ఝాన్సీ నర్సింహగౌడ్ మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి సంబరాలలో భాగంగా సంఘాలలో లేని మహిళలందరినీ సంఘాలలో చేర్పించాలని ,15 నుండి 18 సంవత్సరాలలోపు బాలికలకు కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు పైబడిన మహిళలకు కూడా ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలని కోరారు. సంఘాలు మంచిగా నడిపించి ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలు పొంది వడ్డీ రాయితీ తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కస్పరాజు సైదులు, సీసీలు కారింగ్ శంకర్, జిల్లా వెంకన్న , గ్రామ సంఘం అధ్యక్షులు, తండు రేణుక, మాజీ అధ్యక్షురాలు తాటిపాముల చైతన్య, విఓఏలు రెహనాబేగం,శోభారాణి, సరిత లు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# డిండిలో కార్మిక సంఘాల ర్యాలీ

*డిండి, జూలై 9, ప్రభాతవార్త*




ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల కార్మికులు బుధవారం రోజున దేశవ్యాప్త బందుకు పిలుపునిచ్చారు. డిండి మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ తీశారు. రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద రోడ్డుపై తమ నిరసన తెలిపారు. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కనకాచారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు అనమల్ల నవీన్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కిసాన్ బజార్ స్థల పరిశీలన

**చిట్యాల, జులై 9, ప్రభాతవార్త** జిల్లా పరిధిలో ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా పండించిన పంటను అమ్మడం కోసం రైతు కిసాన్ బజార్ ఏర్పాటు కోసం స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి పరిశీలించారు. చిట్యాల మున్సిపల్ శివారులోని 471 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని ఆమె పరిశీలించారు. తహసిల్దార్ కృష్ణా నాయక్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### సమ్మెతో కేంద్రానికి కనువిప్పు కలగాలి
### పట్టణంలో పలుచోట్ల నిరసన ర్యాలీలు
### పెద్ద గడియారం సెంటర్లో సభ

**నల్గొండ టౌన్ జూలై 09, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన సమ్మె తో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని, వెంటనే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న లు డిమాండ్ చేశారు.బుధవారం సిఐటియు ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, బిఆర్టియు, ఐఎఫ్టియు, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు. వివిధ రంగాల కార్మికులు పట్టణంలో భారీ ర్యాలీలు నిర్వహించి పెద్ద గడియారం చౌరస్తాకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని అన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్డ టర్మ్ ఎంప్లాయ్మెంట్ ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల భద్రతకు ముప్పు తెచ్చిందని అన్నారు. ట్రేడ్ యూనియన్ల ను ఉద్యోగుల కార్మికుల సంఘటిత శక్తిని బలహీన పరుస్తుందని అన్నారు. లేబర్ కోడ్ ప్రకారం యాజమాన్యాలు సర్వీస్ కండిషన్స్ మార్చాలనుకుంటే ముందస్తు నోటీసు ద్వారా



తెలియజేయాల్సి న అవసరం లేదని, పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలైతే 300 మంది లోపు పని చేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే యదేచ్ఛగా కార్మికులను తొలగించవచ్చని పేర్కొన్నారు. ఏర్పాటు రిజిస్ట్రేషన్ లను కఠిన తరం చేస్తుందని అన్నారు. కార్మికులు సమ్మె చేయడం సాధ్యం కాకుండా ఆంక్షలు విధిస్తుందని తెలిపారు. సామాజిక భద్రత కోడ్ అమలు వల్ల ఉద్యోగులు పొందే ఈపీఎఫ్, కాంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతానికి తగ్గిపోయిందని అన్నారు. వేతనాల కోడ్ లో కనీస వేతనం నిర్ణయించడానికి ఎలాంటి శాస్త్రీయత ప్రతిపాదన లేదని డాక్టర్ ఆత్రాయుడు ఫార్ములాను తుంగలో తొక్కారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కనీస వేతనం 26,000 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు జ్వాల వెంకటేశ్వర్లు, బిఆర్టియు రాష్ట్ర నాయకులు ఆర్ ఆచారి మాట్లాడుతూ.. దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సి న బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నదని అన్నారు. ప్రజల ఆస్తులను కార్పోరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసే చర్యలకు ప్రతిఘటించేందుకు సమ్మె పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగాసమ్మె విజయవంత మైందని కేంద్రానికి ఈ సమ్మె కనువిప్పు కలగాలని వెంటనే కేంద్ర బిజెపి ప్రభుత్వం విధా నాలు మార్చుకోవాలని లేనియెడల తగిన విధంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్య క్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు ఎండి సలీం, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కేవస్ రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మొయినుద్దీన్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, టౌన్ కన్వీనర్ అవుటర్ రవీందర్, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి దొనకొండ వెంకటేశ్వర్లు, పి వెంకట్రావు, ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బొంగురాల నరసింహ, బ్యాంక్ ఎంప్లాయిస్ నాయకులు ఈశ్వర్, అలీముద్దీన్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మిట్టపల్లి నందం శ్యాంసుందర్ వివిధ సంఘాల నాయకులు విజయలక్ష్మి, గీతా రాణి, మల్లీశ్వరి, భిక్షం, అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి , గుండె రవి, విళిది రాజు, కోట్ల అశోక్ రెడ్డి, గంజి నాగరాజు రవి, సాగర్ల మల్లయ్య, సరిత, కందుల నరసింహ, యాదయ్య, జానీ, సౌజన్య, వి లెనిన్, పెరిక కృష్ణ, పేర్ల సంజీవ, ప్రేమలత, మిరియాల శ్రీవాణి పాల్గొన్నారు

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి
### రైతు పండించిన పంటకు గిట్టుబాటు
### ధర చట్టం చేయాలి

**జూలై 9 ప్రభాత వార్త తిప్పర్తి** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా తిప్పర్తి మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నుండి సెంటర్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తున్నది తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదని విమర్శించారు.గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు లేబర్ కోడ్ ల ద్వారా కాలరాయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8గంటల పనిని




12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేశారని విమర్శించారు. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మి కోద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయో జనాలను కాపాడుకోవడానికి బిజెపి ప్రయత్ని స్తుందని తెలియజేశారు.మోదీ అధికారంలోకి వచ్చిన నుండి కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని రైతు పండించిన పంటకు కేంద్రం గిట్టుబాటు ధర చట్టం చేయాలని ఉపాధి హామీ పనుల్లో కార్మికులకు కనీసం రోజు కూలి 600 రూపాయలను నిర్ణయించాలని ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచాలని అన్నారు. ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణ యించాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్క రించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ప్రత్యేక గ్రాండ్ ద్వారా వేతనాలు ఇవ్వాలని ఐకెపి వివోఏ సమస్యలు పరిష్కరించి కనీస వేతనం ప్రతి కార్మికులకు 26,000 ఇవ్వాలని మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి కనీస వేతనం అమలు చేయాలని సంగటి తరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వెల్ఫేర్ కార్డులను వెంటనే విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న క్లైమ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ప్రతి కార్మికునికి ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు కార్మికులు ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం సిఐటియు మండల నాయకులు మంత్రాల మంగమ్మ ఐద్వా మండల కార్యదర్శి జంజరాల ఉమా పోకల ఝాన్సీ కంచర్ల జానయ్య పాలడుగు చంద్రయ్య టీ పార్వతమ్మ పూలమ్మ ఎండి రుమాన జక్కల అనిత ఎలుక కోటిరెడ్డి పోలగోని యాదమ్మ కిన్నెర సైదమ్మ మోర్సు బిక్షం నరాల వెంకన్న నూకల శ్రీను సైదులు మల్లయ్య లింగయ్య వెంకటమ్మ రుతమ్మ ఎల్లమ్మ పుష్ప సువర్ణ నాగరాజు ఉపేందర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ప్రజల విజ్ఞాపనలకు వెంటనే స్పంద!!
### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నార్కట్పల్లి, జూలై 9, ప్రభాతవార్త :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. నార్కట్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజల వద్దకు ఎమ్మెల్యే కార్యక్రమం



నిర్వహించగా, రోడ్లు, రేషన్, డ్రైనేజీ వంటి సమస్యలపై ప్రజలు వినతులు చేశారు. ఈ సందర్భంగా నార్కట్పల్లి నుంచి అమ్మనబోల్ వరకు ధ్వంసమైన రహదారి గురించి దరఖాస్తు రావడంతో, బుధవారం ఎమ్మెల్యే స్వయంగా రోడ్డు మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టి, పర్యవేక్షించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నల్లగొండ వార్త

# సార్వత్రిక సమ్మెలో ఎల్ఐసి ఉద్యోగులు

### సిఐటియు నేతల సంఘీభావం



**నల్లగొండ, జులై 9, ప్రభాతవార్త ప్రతినిధి** దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మికుల సమ్మెలో భాగంగా బుధవారం నాడు నల్లగొండ జిల్లా జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి బ్రాంచ్ 1,2 కార్యాలయాల వద్ద లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు విధులను బహిష్కరించి ఒకరోజు సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా బ్రాంచ్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు వెంకన్న, పోలే లింగయ్య, వేముల కృష్ణయ్య, వేముల శ్రీనులు మాట్లాడుతూ ఎల్ఐసి ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చెప్పారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మెకు సిఐటియు రాష్ట్ర నాయకులు తుమ్మల వీరారెడ్డి, సలీం, దండెంపల్లి సత్తయ్య, నలపరాజు సైదులు మద్దతు పలికి మాట్లాడుతూ యల్ఐసి ప్రీమియం మీద జిఎస్టిని పూర్తిగా తొలగిం చాలని, 1996 బ్యాచ్ ఉద్యోగుల కు పాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని, క్లాస్3 క్లాస్ 4 రిక్రూట్మెంట్ చేపట్టాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతుగా ఎల్ఐసి ఏజెంట్ల సంఘం, ఎఒఐ, లియాపి, క్లాస్ 1,2 ఆఫీసర్స్ మద్దతును తెలిపారు. ఈ సమ్మెకు సంఘీభావంగా ఎల్ఐసి విశ్రాంత ఉద్యోగులు ఏ. నర్సిరెడ్డి, రామాచారి,స్వాతి, మీనయ్య, స్వామి, ఏజెంట్ల సమాఖ్య ఏఒఐ డివిజన్ అధ్యక్షులు నలపరాజు సైదులు, దారం వెంకన్న, సంగెం వెంకటేశ్వర్లు, ఎన్. మహేశ్వరి, సుంకి దేవేందర్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. సమ్మెలో ఐసిఈయు 1,2 కామ్రేడ్లు శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, యరుకల యాదగిరి, పల్లపు లింగయ్య, డి. అంజయ్య, ఎల్.శ్రీనివాస్, ఎల్ .రామకృష్ణ, ఎం.రామకృష్ణ, సందీప్, ఓరుగంటి నర్సింహ, కాటం వెంకటేశం, వింజమూరి వెంకటేశం, బొల్లు సుధాకర్, పరాంకుశం గోపికృష్ణ, ఐ.లక్ష్మీనారా యణ, కే. వెంకటయ్య, ఎ.కరుణాకర్, కర్నాటి సత్యనారాయణ, రమేష్,క్రాంతి కుమార్, ఎ.రామయ్య, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం

**జూలై 9 ప్రభాతవార్త తిప్పర్తి** జిల్లా మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల జగన్ కుమార్. జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల లక్ష్మయ్య తిప్పర్తి మండల కేంద్రానికి చెందిన పల్లె



మైసయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించినారు. బుధవారం వారి కుటుంబానికి నల్లగొండ జిల్లా మహనీయుల ఆశయ సాధన సేవ సంఘం ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల జగన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల లక్ష్మయ్య లు మాట్లాడారు.నల్లగొండ నియోజకవర్గంలో మాదిగ కుటుంబా లకు చెందిన నిరుపేదలు ఎవరైనా మరణించినచో వారికి మా సంఘం తరఫున ఆర్థిక సహాయంతో పాటు భోజన సదుపాయం కల్పించడం జరుగుతుంది అని అన్నారు, మాదిగలు ఐక్యంగా ఉండి మాదిగ జాతి అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల లక్ష్మయ్య , కిన్నెర అంజయ్య, కిన్నెర కాశిరాములు , వంగూరు వెంకటేశం,కొమ్ము గిరి, వంగూరి గిరి, కిన్నెర రఘు, కిన్నెర వెంకన్న, పూదరి నవీన్, గడ్డం సతీశ్, గడ్డం ప్రవీణ్, కిన్నెర చిరంజీవి,కిన్నెర శేఖర్, కిన్నెర నవీన్, పల్లె జానీ,దేవరకొండ భాను, తదితరులు పాల్గొన్నారు.

# హోటల్లు రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

**మురళీకృష్ణ దాబాలో నిల్వ ఉంచిన చికెన్ చేపలు గుర్తింపు పలుమార్లు వినియోగించిన వంట నూనెను గుర్తించిన అధికారులు అపరిశుభ్ర వాతావరణంలో వంటశాలలు**

*. కోదాడ, జులై 9, ప్రభాతవార్త*

: పట్టణంలోని పలు రెస్టారెంట్లు, వివిధ రకముల మసాలా దినుసులు , పచ్చళ్ల షాపులు, కిరాణా మరియు సూపర్ మార్కెట్లలో ఉమ్మడి జిల్లా జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వంకాయలపాటి జ్యోతిర్మయి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల లహరి హోటల్ మరియు మురళీకృష్ణ ధాబాలను తనిఖీ చేయగా వంట గది అపరిశుభ్రంగా ఉండడం, రిఫ్రిజిరేటర్ మరియు కోల్డ్ ఛాంబర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను నిర్వహించకపోవడం, ఈగలతో కూడి, రిఫ్రిజిరేటర్ లో నిలువ ఉంచిన సుమారు 14,000 రూపాయల విలువ గల చికెన్ ఫ్రై, చికెన్ లెగ్ పీసెస్, చికెన్ గ్రేవీ, చికెన్ పకోడా, క్యాట్ ఫిష్, మటన్ కర్రీ, పలుమార్లు మరిగించిన సుమారు 10 లీటర్ల వంట నూనెను ఇంకా అనేక రకమైన ఆహార పదార్థాలను, హానికరమైనటువంటి రంగులను ఆహార పదార్థాలలో కలపడం గుర్తించి, అదే పనిగా మరిగించుచున్న వంట నూనెలతో ఆహారపదార్థాలను తయారుచేసి ప్రజలకు అమ్మడం గుర్తించి హోటల్ యాజమాన్యం పై జోనల్ ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ,అప్పటికప్పుడే వాటిని ధ్వంసం చేసి ఎఫ్ ఎస్ ఎస్ చట్టాన్నిఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఇంకా మరికొన్ని హోటల్ లో



విస్తృత తనిఖీ చేయగా ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, తయారీ కేంద్రంలో తగిన లైటింగ్ మరియు వెంటిలేషన్ లేకపోవడం, ప్లాస్టిక్ డ్రమ్ములలో పచ్చళ్లను నిల్వ ఉంచడం, ముడి సరుకులు నిల్వ ఉంచడానికి సరైన స్టోరేజ్ సదుపాయాలు లేకపోవడం, ఆహార పదార్థాలు మరియు ముడి సరుకులపై ఈగలు ఉండడం గుర్తించి ,లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన ఫుడ్ ప్రొడక్ట్స్ ని ధ్వంసం చేసి నోటీసులు ఇవ్వడం జరిగింది. అలాగే కిరాణా మరియు సూపర్ మార్కెట్లలో లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయడం, మరియు కొన్ని కిరాణా షాపులలో ఎలకలు తిరుగుతూ ఎలకల విసర్జితాలు ఆహార పదార్థాలలో కలిసి ఉండటం గుర్తించి, పదార్థాలను గుర్తించి సరైన పెస్ట్ కంట్రోల్ పద్ధతులను పాటించకపోవడంతో యాజమాన్యానికి నోటీసులు అందించి,యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారులు అనుమానిత శాంపిళ్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. వారికి ఎఫ్ ఎస్ ఎస్ చట్టం 2006 ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. చాలామంది కిరాణా మరియు సూపర్ మార్కెట్, హోటల్, ఆహార తయారు చేసే వ్యాపారులు లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయడం గుర్తించి నోటీసులు ఇవ్వడం జరిగింది, లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే చట్ట ప్రకారం జైలు శిక్ష మరియు జరిమానా కూడా భారీగా ఉంటుందని హెచ్చరించడం



జరిగింది. కొంతమంది వ్యాపారులు గుట్కా అమ్ముతున్నట్లు అనుమానం రావడంతో విస్తృత తనిఖీలు జరిపారు. ఎవరైనా ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు గానీ పొగాకు మరియు నికోటిన్ సంబంధిత ఉత్పత్తులు విక్రయించినట్లయితే చట్టపరమైనటువంటి కేసులు ఉంటాయని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు మరియు ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ ,లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి,రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను మరియు ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షి తమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులకు ఉమ్మడి జిల్లా జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వంకాయలపాటి జ్యోతిర్మయి గారు సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారన్నారు.ఈ తనిఖీలలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రభాకర్ , సిబ్బంది పాల్గొన్నారు.

# గరిడేపల్లి లో కదం తొక్కిన కార్మికులు కార్మిక సంఘాల ర్యాలీ

*గరిడేపల్లి, జూలై 9, ప్రభాతవార్త :*

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మె గరిడేపల్లి మండలంలో విజయవంతమైంది. మండల కేంద్రమైన గరిడేపల్లి లో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్, టిడిపి పార్టీలతో పాటు పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కార్మిక సంఘాలన్నీ సంఘటితమై ఉద్యమిస్తారని తెలిపారు. అంగన్వాడీలు, ఆశాలు, గ్రామపంచాయతీ కార్మికుల తో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల పనులు వెట్టి చాకిరిలా చేయించుకుంటున్నారని ఆరోపించారు. వీరికి కనీస వేతనం కూడా చెల్లించకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఏ సర్వే



చేయాలన్న ప్రభుత్వానికి సంబంధించి ఏ అవసరం వచ్చినా వీరిని ఉపయోగించుకుంటూ వేతనాలు ఇవ్వటంలో మాత్రం నిరక్ష ్యం చేస్తున్నారని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు తమ ప్రాణాలకు తెగించి పది అంతస్తుల భవనాలను కూడా నిర్మిస్తూ వారికి కనీసం ఇల్లు లేకుండా జీవిస్తున్నారని, వారందరికీ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్, సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, తిరగమల్ల కిరణ్, కట్ట అశోక్, సిపిఎం మండల కమిటీ సభ్యులు దోసపాటి బిక్షం, దోసపాటి సుధాకర్, యానాల సోమయ్య, అంబటి బిక్షం, నందిపాటి మట్టయ్య, యానాల సుశీల, మండవ సైదులు, బొల్లేపల్లి శ్రీను, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బెజ్జం రమేష్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కీసర నాగయ్య, ఎడవల్లి వెంకన్న, షేక్ మస్తాన్, పంగ గోవిందు, షేక్ నబి, ఐ ఎఫ్ టి యు నాయకులు కామల్ల శ్రీను, షేక్ మీరా, నరసింహారావు, పిట్ట గణేష్, మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశ కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ వర్కర్లు, ప్రజాసంఘాల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో బస్సు కోసం రాస్తారోకో, రోడ్డుపై బైఠాయింపు.

**యాదగిరిగుట్ట డిఎం పై మండిపడ్డ పుట్టగూడెం విద్యార్థులు...**

*రాజాపేట, జూలై 9 ప్రభాతవా ర్త*

రాజాపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద బుధవారం సాయంత్రం పుట్టగూడెం గ్రామ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. యాదగిరిగుట్ట డిఎం పూర్తిగా నిరక్ష ్యం చేస్తూ చదువులకు ఆటంకం కలిగించే విధంగా బస్సులను కొనసాగించకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేస్తూ యాదగిరిగుట్ట డిఎం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఖిఖి డిఎం డౌన్ డౌన్ఖిఖిఅంటూ ఆందోళన కొనసాగించారు. ఫోన్లో మాట్లాడుతూ సకాలంలో బస్సులు



నడపకపోతే ఆందోళన తీవ్రతరం చేసునున్నట్లు విద్యార్థులు డిఎం ను హెచ్చరించారు. మాజీ పుట్టగూడెం సర్పంచ్ మాలోతు దేవి రాములు నాయక్ డీఎమ్ తో ఫోన్లో మాట్లాడి బస్సులు సకాలంలో కొనసాగించాలని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని విద్యాభ్యాసం సక్రమంగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫోన్లో హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

## ఎరువుల దుకాణదారులు నిబంధనలు పాటించాలి

*కోదాడ, జులై 9, ప్రభాతవార్త :*



పట్టణంతోపాటుగా మండల పరిధిలో ఎరువుల దుకాణాలను నిర్వహిస్తున్న డీలర్లు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ విక్రయాలు జరపాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి , కోదాడ మండల వ్యవసాయ అధికారి పాలెం రజిని లతో కలిసి తనిఖీలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన డీలర్లకు ఎరువులు అధిక ధరలకు అమ్మకూడదని మరియు రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ ను, గోదాం నిల్వలను పరిశీలించారు. నిర్లక్షం వహించిన ఎడల చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## మాదిగల ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షునిగా నాగరాజు

*చిలుకూరు జులై 9 ప్రభాతవార్త*



మ్తండల కేంద్రానికి చెందిన మల్లె పంగు నాగరాజు ఎం ఈ ఎఫ్ మాదిగల ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా బుధవారం ఎన్నికయ్యారు. ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు సమక్షంలో తన ఎన్నిక జరిగినట్లు ఆయన తెలిపారు. తన నియమకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లె పొంగు సూరిబాబు మాదిగ మాతంగి వీర స్వామి మాదిగ కోటయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య మహిళల గోరింటాకు ఉత్సవం

*రాజాపేట, జూలై 9 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మహిళలు బుధవారం గోరింటాకు ఉత్సవం సంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ఆవరణలోని చెట్లకు గోరింటాకును సామూహికంగా సేకరించారు. గోరింటాకు విశిష్టతను తెలిపే పాటలు పాడుతూ ఆలయంలోని దేవత మూర్తుల ముందు కూర్చుని ప్రత్యేక రోటిలో గోరింటాకును నూరి ఒకరికొకరు అరచేతులపై గోరింటాకును పెట్టుకున్నారు. వివిధ ఆకృతులతో గోరింటాకును అరచేతిలో పెట్టుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఆషాడ మాసంలో గోరింటాకు ఉపయోగించడం వల్ల శాస్త్రీయంగా, ఆధ్యాత్మికంగా ఎంతో మంచిదని వివరించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఆలయంలో గోరింటాకు ఉత్సవ కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించుకుంటున్నట్లు ఆర్యవైశ్య మహిళలు చెప్పారు.. ఆధునిక పద్ధతిలో గోరింటాకును పెట్టుకోకుండా సాంప్రదాయంగా, ఆచరంగా వస్తున్న పద్ధతిలో గోరింటాకు సేకరణ, సామూహికంగా మెహందీ ఉత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుందని పాల్గొన్న మహిళలు చెప్పారు. ఆరోగ్యాన్ని సైతం ఇచ్చే గోరింటాకును ఆషాడ మాసంలో అందరూ వినియోగించాలని వారు కోరారు. మొదటగా ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్ర పూజలు చేశారు.

## నమిల గ్రామంలో పశుగ్రాస వారోత్సవాలు

*రాజాపేట, జూలై 9 ప్రభాతవార్త*

రాజాపేట మండలం నమిల పాల సొసైటీ భవనంలో బుధవారం పశు గ్రాసాల వారోత్సవాలలో భాగముగా "పప్పు జాతి పశుగ్రాసాల అవగాహన సదస్సు" నిర్వహించారు మొదట పశు గ్రాస వారోత్సవ ప్రతిజ్ఞ పాడి రైతు సోదరులతో చేయించి, ఈ అవగాహన సదస్సులో స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ ఎం చంద్రారెడ్డి మాట్లాడారు. పాడి రైతు సోదరులందరూ దాన ఖర్చు తగ్గించుకోవాలంటే తప్పకుండా పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేయాలని సూచించారు. స్టైలో, ఫూలే క్రాంతి, దశరథ గడ్డి, లేసర్నె, అలసంద, మునగ వంటి పప్పు జాతి పశు గ్రాసాలు సాగు చేసి మేతగా వాడటం వలన , పప్పు జాతి పశు గ్రాసాలలో 20 శాతం నుండి 25 శాతం మాంసకృతులు ఉండటం వలన పాడిపశువుల పోషణలో పప్పు జాతి పశు గ్రాసాలు వాడటం వలన దానకర్చు తగ్గించడమే కాకుండా పాలలో వెన్న శాతం, పాల ఉత్పత్తి, పశువు యొక్క వ్యాధిని తట్టుకునే శక్తి, పాడిపశువులు సరైన టైంలో ఏదోకొచ్చి కట్టే అవకాశాలు ఎక్కువ ఉంటాయని చంద్రారెడ్డి వివరించారు.

## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

వేములపల్లి, జూన్ 9(ప్రభాత వార్త)

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన సమ్మె తో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వెంటనే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ఉద్యోగ వ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెల్లో పాల్గొన్నారు వివిధ రంగాల కార్మికులు మండలంలో భారీ ర్యాలీలు నిర్వహించి మండల కేంద్రానికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడు ముందుకు తెచ్చిందని అన్నారు పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల భద్రతకు ముప్పు తెచ్చిందని అన్నారు ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటిత శక్తిని బలహీన పరుస్తుందని అన్నారు లేబర్ కోడ్ ప్రకారం యాజమాన్యాలు సర్వీస్ కండిషన్స్ మార్చాలనుకుంటే ముందస్తు నోటీసు ద్వారా తెలియజేయాల్సిన అవసరం లేదని పారిశ్రామిక సంబంధాల కోడ్ అమనైతే 300 మంది లోపు పని చేసే



పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే యదేచ్ఛగా కార్మికులను తొలగించవచ్చని పేర్కొన్నారు ఏర్పాటు రిజిస్ట్రేషన్ లను కఠిన తరం చేస్తుందని అన్నారు కార్మికులు సమ్మె చేయడం సాధ్యం కాకుండా ఆంక్షలు విధిస్తుందని తెలిపారు సామాజిక భద్రత కోడ్ అమలు వల్ల ఉద్యోగులు పొందే ఈపీఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతానికి తగ్గిపోయిందని అన్నారు వేతనాల కోడు లో కనీస వేతనం నిర్ణయించడానికి ఎలాంటి శాస్త్రీయత ప్రతిపాదన లేదు డాక్టర్ ఆత్రాయుడు ఫార్ములాను తుంగలో తొక్కారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కనీస వేతనం 26000 అమలు చేయాలని డిమాండ్ చేశారు

## పేదలకు వరం సహాయనిధి పథకం

త్రిపురారం,ప్రభాతవార్త:

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేలా ఆపద కాలంలో వైద్య సేవలకు అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి అన్నారు. బారాస మాజీ మండలాధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి నివాసంలో బుధవారం నియోజకవర్గంలోని 38మంది బాధితులకు రూ 9,15,500/ ల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలందించేందుకు ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వారికి ఈ పథకం ద్వారా సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, పాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెం కన్న యాదవ్, నాయకులుఅనుముల శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కలకొండ వెంకటేశ్వర్లు, చింతకాయల యాదయ్య, నగిరి శ్రీనివాస్ తదితరులున్నారు. బి ఆర్ఎస్వీలో పలువురి చేరిక.... భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బి ఆర్ ఎస్ వి)లోమండలానికి చెందిన పలువురు విద్యార్థులు బుధవారం ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండవలు కప్పి సాధారం గా ఆహ్వానించారు

## నర్సిం హ మృతికి పలువురి సంతాపం

త్రిపురారం,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సా మర్లవు నర్సిం హ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంకణాల నివేదిత రెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఫోన్లో కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరంబిజెపి సీనియర్ నాయకులు కిలారి సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు రెమడాల రమేష్ ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నరసింహ మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం కొరకు జీవితాంతం పోరాడిన నాయకుడి మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు, నల్లగొండ పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్ అందించిన 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుగు మహేష్, మేకల మధు,హుస్సేన్, మహేష్ తదితరులున్నారు. శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం. బారాస మాజీ మండలాధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి సామర్లవు నరసింహ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన శ్రీనివాస్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు కామర్ల జానయ్య, కటకం మల్లికార్జున్, బై రంశీను, కుమ్మరి విజయ్, పాండు, నరసింహ తదితరులున్నారు. అదేవిధంగా మన్నెం రంజిత్ యాదవ్ యువసేన ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కడియం సైదులు, రామకృష్ణ,జానకిరాంరెడ్డి, హుస్సేన్ తదితరులున్నారు

## కార్మికుల హక్కులను కాల రాస్తున్న బీజేపీ ప్రభుత్వం

మాడుగులపల్లి, జులై 09(ప్రభాత వార్త)

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తు న్న,కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన సమ్మె తో కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని, వెంటనే కార్మిక వ్యతిరేక, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను బీజేపీ ప్రభుత్వం ముందుకు తెచ్చిందని, పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఉద్యోగుల భద్రతకు ముప్పు తెచ్చిందని, ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటిత శక్తిని బలహీన పరుస్తుందని, లేబర్ కోడ్ ప్రకారం యాజమాన్యాలు సర్వీస్ కండిషన్స్ మార్చాలనుకుంటే ముందస్తు నోటీసు ద్వారా తెలియజేయాల్సిన అవసరం లేదని పారిశ్రామిక సంబంధాల కోడ్ అమనైతే 300 మంది లోపు పని చేసే



పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే యదేచ్ఛగా కార్మికులను తొలగించవచ్చని పేర్కొన్నారు,కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుల దేవి రెడ్డి అశోక్ రెడ్డి, ఐద్వా జిల్లా నాయకురాలు నాగమణి డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పుల్లెంల శ్రీకర్ గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు కొండేటి నరసయ్య, యాదమ్మ ఆశ వర్కర్లు కోటమ్మ,సరిత, గోవర్ధన, గణిత సునీత,జానకమ్మ,వివోఏ నాయకులు దానేలు,పుష్ప రేణుక, పావని, విశాఖ నాయకులు ఎల్లయ్య, సయ్యద్ కొత్తగూడెం హమాలి సంఘం నాయకులు బాలయ్య, చిరంజీవి, నాగరాజు, నరేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు దేవి రెడ్డి మల్లారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొంగరాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహణ

మాడుగులపల్లి, జులై 09(ప్రభాత వార్త)

సాంస్కృతిక శాఖనల్లగొండ ఆధ్వర్యంలో, ప్రభుత్వం ద్వారా మహిళలకు, మహిళా సంఘాలకు అందిస్తున్న పథకాల గూర్చి, కళజాత ప్రోగ్రాంలో ఆట,పాటల ద్వారా వివరించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్డిఏ అడిషనల్ అధికారి శ్రవణ్ కుమార్ రాయితీని పంపినిచేయడం గత సంవత్సరం ఫిబ్రవరి తర్వాత లోన్ తీసుకుని ప్రమాదం ద్వారా, సాధారణ మరణం పొందిన మహిళలకు ప్రమాద భీమా, లోన్ భీమా ద్వారా మంజూరు అయిన ప్రీమియం చెక్కులు పంపిణీ,మహిళా సంఘాలు తీసుకున్న వివిధ రకాల లోన్స్ రికవరీ చేయడం,ఋణం పొంది సక్సెస్ ఫుల్ గా వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళలకు



సన్మానం,,మండలంలో సక్సెస్ ఫుల్ గా వివిధ వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళల గుర్తించి,వారి యొక్క విజయగాథలను బుక్ తయారీ, కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయడమే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని తెలియజేశారు. కార్యక్రమంలోమండల ఏపీఎం బాషపాక చంద్రశేఖర్,డిఆర్డిఏ ఏపీఎం ప్రభాకర్,సీసీ లు సైద లు,నాగయ్య,స్వాగత్ రావు కళజాత టీమ్ సభ్యులు ప్రతాప్,మల్లిక,సైదమ్మ,కొండల్,శ్రీను మండల మహిళా సమాఖ్య కోశాధికారి, యాదమ్మ మహిళా సంఘాల సభ్యురాళ్లు పాల్గొన్నారు.




## సహకార రంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలను విరమించుకోవాలి

మిర్యాలగూడ, జూలై 9 (ప్రభాతవార్త)



దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక సహకార కేంద్ర బ్యాంక్ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్మిర్యాలగూడ మేనేజర్ కందుకూరి అలివేలు మాట్లాడుతూ సహకార రంగాన్ని ప్రైవేటీకరణదిశగా తీసుకెళ్లే ప్రభుత్వ విధానాలను తక్షణమే విరమించుకోవాలని అమె డిమాండ్ చేశారు.తెలంగాణ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగుల అసోసి యేష్న్(టిసిసిబిఈఏ) అధ్వర్యంలో బ్యాంక్ ఉద్యోగులు సిబ్బంది సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను నిర్వహిస్తూనిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సహకార సంఘాలపై అదాయ పన్ను చట్టాలను రద్దు చేయాలని,రిజర్వ్ బ్యాంక్ విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. సహకార బ్యాంకుల్లో రెండు అంచల విధానాన్నివెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ అఫీసర్ వరంగి కరుణాకర్,భూక్యా కోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను నిలువరించాలి

మిర్యాలగూడ, జూలై 9 (ప్రభాతవార




విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల హక్కులను హరించే కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనేనిలిపివేయాలని విద్యుత్ జేఏసి డిమాండ్ చేసింది. బుధవారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగామిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధిలో స్థానిక డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసినాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో కార్మికుల హక్కులను కాలరాసే విధంగా రూపొందించిన నల్ల చట్టాల అమలును నిపిలివేసేలా ఐక్య ఉద్యమాలు చేపడతామన్నారు. విద్యుత్ రంగంలో తీసుకొచ్చినపలు సంస్కరణల వల్ల కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, వారికి అందాల్సి న అన్ని రకాల ప్రయోజనాలనుఅందించేలా పాలకులపై వత్తిడి తెస్తామన్నారు. కార్మికులు చేపట్టిన సమ్మెకు డిఈ శ్రీనివాస్, ఏడిఈ కోడిరెక్క రవికుమార్, ఏఇలురవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, అమర్‌సింగ్‌నాయక్ తదితరులు తమ సంఘీభావం తెలియజేశారు.

## భోజన బిల్లులను వెంటనే విడుదల చేయాలి

మిర్యాలగూడ, జూలై 9 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార ంగంపై వలుహామీలు ఇచ్చి విస్మరించిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యుడు కుర్రా సైదానా యక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక గాంధీపార్క్ పాఠశాలలో



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం మెనూ పెంచి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నకార్మికులకు వెంటనే బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరకు ప్రత్యేక బడ్జెట్‌కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ధ్యక్షుడు జగన్, జిల్లా కమిటి సభ్యుడు న్యూమాన్, అనిల్, మధుసాయి తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల లో సార్వత్రిక సమ్మె విజయవంతం

## కార్మికుల సమ్మెతో స్తంభించిన ప్రభుత్వ వాణిజ్య సంస్థలు

*నేరేడుచర్ల జూలై 9 ప్రభాతవార్త*

పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ గా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తున్నందున నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి పాత కార్మిక చట్టాలను పునర్దించాలని బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నేరేడుచర్ల లో ఐ ఎన్ టి యుసి.సిఐటియు. ఏఐటియుసి. ఐ ఎఫ్ టి యు. కాంగ్రెస్ సిపిఎం సిపిఐ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ సంఘాలు పార్టీల ఆధ్వర్యంలో తమ విధులను బహిష్కరించి చేపట్టిన సమ్మె నేరేడుచర్లలోభారీ ర్యాలీ నిర్వహించారు ,ఈ సందర్భంగా జరిగిన సభలో ఐ ఎన్ టి యుసి. సీఐటీయూ. ఏఐటీయూసీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కొణతం చిన్న వెంకటరెడ్డి నీలా రామ్మూర్తి ధూళిపాల ధనంజయ నాయుడు వాసపల్లయ్యలు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడులనువెంటనే రద్దు చేయాలని అసంఘటితరంగా కార్మికులు కాంట్రాక్టు కార్మికులు స్కీం కార్మికులతో సహా




కార్మికులందరికీ జాతీయస్థాయిలో కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్టు కార్మికులకు సమానమైన పనికి సమాన వేతనం ఇవ్వాలని నెలకు కనీసం పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని అసంఘటిత కార్మికులు వ్యవసాయ కార్మికుల తో సహా అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కేంద్ర డిమాండ్ చేశారు ,ధరల పెరుగుదలను నియంత్రించాలని ఆహారము మందులు వ్యవసాయం పనిముట్లు ఎరువులు మరియు యంత్రాల వంటి ముఖ్యమైన వస్తువులపై జిఎస్ టి తొలగించాలని పెట్రోల్ ఉత్పత్తులు వంటగ్యాస్ సెంట్రల్ ఎక్సైంజ్ పనులు ఘనంగా తగ్గించాలని ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలని ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నాగేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లు బెల్లంకొండ విజయలక్ష్మి ౖ నరసింహారావు తాళ్ల సురేష్ రెడ్డి సిపిఐ నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి మాస్ లైన్ నాయకులు సయ్యద్ హుస్సేన్ సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కట్ట రామారావు పారేపల్లి సత్యనారాయణకెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రినాగేశ్వరరావు సింహాద్రి మొగిలిచర్ల రుద్రమ్మ ఏ లక్ష్మి ౖ సిహెచ్ కృష్ణవేణి ఎస్.కె సత్తార్ గుంజ రవీందర్ ఆశా వర్కర్లు తులసి యశోద మధ్యాహ్న భోజన వర్కర్లు మంగమ్మ జయమ్మ ఆటో యూనియన్ నాయకులు చందమల్ల వెంకన్న చిన్న శ్రీను శ్రీనివాస్ పెయింటర్ వర్కర్స్ మల్లయ్య శ్రీరాములు వేర్వాస్ కోడి రెక్క శ్రీనివాస్ హమాలి వర్కర్స్ పాశం శ్రీను అచ్చాలు నగేష్ ఆర్ఎంపి సంఘం నుండి వడ్లమూడి గ్రామపంచాయతీ వర్కర్స్ ఉపేందర్ గ్రామపంచాయతీ వర్కర్స్ ఎస్కే జానీ నందిపాటి మట్టయ్య మచ్చ శ్రీనునన్నెపంగా శ్రీను రణపంగా నాగయ్య పాండు నాయక్ కొణతం రాంరెడ్డి ఇస్తియాక్ వాసా కరుణాకర్ పఠాన్ జానీ గుర్రం ఏసు కోదాటి సైదులు చిలక రాజు శ్రీను రావుల సత్యం తదితరులు పాల్గొన్నారు

# కార్మికులు ఐక్యంగా పోరాడితేనే హక్కుల సాధన సాధ్యం

*హుజూర్ నగర్ టౌన్, జూలై 9, ప్రభాత వార్త :*

కార్మిక కర్షకులు పోరాటాలతోనే హక్కులను సాధించుకోవచ్చని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ౖ అన్నారు. బుధవారం దేశవ్యాప్త కార్మి కుల సమ్మె సందర్భంగా హుజూర్ నగ ర్లో ఐ ఎన్ టి యు సి, ఏఐటియూ సి, ఐఎఫ్ టియు, సీఐటీయూ, బి ఆర్ఎస్ కె వి కార్మిక సంఘాలు, నాయకులు పట్టణంలోని ప్రధాన రహదారి ఎంపీడీవో ఆఫీసు నుండి పొట్టి శ్రీరా ములు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్మిక సంఘాలు నిర్వహించిన సభలో సభలో ఆమె మాట్లాడుతూ. స్వాతం త్రానికి క్రితం 8 గంటల పని విధానం కావాలని కార్మికులు అనేక పోరాటాలు సాగించి, సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం 12 గంట లకు మార్చేందుకు నాలుగు లేబ ర్ కోడ్స్ తెచ్చిందని విమర్శించారు. ప్రధాని మోడీ 11 సంవత్సరాల కాలంలో స్వతంత్ర భార త దేశం లో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తం గా సమ్మెలు,బందులు ఎన్నో జరిగాయ న్నారు. బిజెపి ప్రభుత్వం రైతాంగానికి సంబం ధించిన మూడు నల్ల చట్టాల ను తీసుకొస్తే రైతులు కార్మికులు, వ్యవసాయ కూలీలు అన్ని ప్రతిపక్ష పార్టీలు 14 నెలల సుదీర్ఘ పోరాటం నిర్వహించారని ఈ ఉద్యమంలో 750 మంది రైతులు చనిపోయారని దీంతో గత్యంతరం లేక పీఎం మోడీ ఆ నల్ల చట్టాలను వెనక్కి తీసుకు రావడం జరిగిందన్నారు. దేశంలో వెనక్కి తీసుకున్న ఆ చట్టాలను తిరిగి దొడ్డి దారిని అమలు చేసేందుకుకార్మిక,కర్షిక హక్కుల సాధనకు పోరాటాల మార్గం:మల్లు లక్ష్మి ౖ ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శివ్యతిరేక చట్టాలు వెనుకకు తీసుకునే వరకు ఐక్య పోరాటాలు దేశంలో కార్మిక కర్షక హక్కుల సాధనకు




పోరాటాల మార్గమని కర్షక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకునే వరకు ఐక్య పోరాటం సాగించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్ లక్ష్మి ౖ వివిధ ప్రజాసంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేశవ్యాప్త సమ్మె సందర్భంగా హుజూర్నగర్లో ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో సిఐటియు,ఏఐటియుసి,ఐఎఫ్ టియు,బి ఆర్ ఎస్ కె వి సంఘాలు ఎంపీడీవో ఆఫీసు నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ.150 సంవత్సరాల క్రితం 8 గంటల పని విధానం కావాలని కార్మికులు అనేక పోరాటాలు సాగించారని, పోరాటాల ఫలితంగా అమలైన ఎనిమిది గంటల పని విధానాన్ని నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం 12 గంటలకు మార్చేందుకు నాలుగు లేబర్ కోళ్ల తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు.మోడీ 11 సంవత్సరాల కాలంలో స్వతంత్రం వచ్చిన తర్వాత ఎన్నడు లేని విధంగా అనేక దఫాలు దేశవ్యాప్తంగా సమ్మెలు,బందులు జరిగాయన్నారు.ఈపోరాటం పాలకుల తీరుకు నిదర్శనమన్నారు నిదర్శనమన్నారు.ఇటీవల కాలంలో రైతాంగానికి సంబంధించిన మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందన్నారు. రైతులు,కార్మికులు, వ్యవసాయ కూలీలు బిజెపి ఇతర పార్టీలు 14 నెలల సుదీర్ఘ పోరాటంచేశా యన్నారు.750 మంది వరకు చనిపోయారని, చివరకు గతించడం లేక మోడీ ఆనల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు.ఈదేశంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తర్వాత అంత పెద్ద పోరాటం ఈ రైతాంగ పోరటమన్నారు.చట్టాలను వెనక్కి తీసుకున్న దొడ్డి దారిని అమలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. కార్మిక, కర్షక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలతో ముందుకు పోవాలన్నారు.మోడీ పాలన అంతవరకు,కార్మిక,కర్షక హక్కులు సాధించుకున్నేతవరకు ఈ పోరాటాలు ఆగన్నారు.ఈసభ శీలం శ్రీను,బెల్లంకొండ గురవయ్య,మేళ్లచెరువు ముక్కంటి,జడ శ్రీను అధ్యక్షతన జరిగింది.ఈసభలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లావల రాములు,రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఫోటు లక్ష్మయ్య,బి ఆర్ ఎస్ కె వి అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, మహిళా సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఉత్సల సృజన,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,బ్లాక్ ఐ ఎన్ టి యుసి నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి,తంగేళ్ల వెంకటచంద్ర,గుండు వెంకటేశ్వర్లు,పోసనబోయిన హుస్సేన్,తురక వీరయ్య,శీలం వెంకన్న,వీరబాబు,పాశం రామరాజు ఎలక సోమయ్య గౌడ్, ఎస్కే సైదా,ఇంటి తిరుపయ్య,చలిగంటి జానయ్య, చెవ్వాది సైదులు,రేపాకుల మురళి చ్నిన్న వీరమల్లు,తుమ్మ కొమ్మయోన,ఇందిరాల త్రివేణి,కాకి అజయ్,చంద్రం,కోటేశ్వరరావు, రేపాకుల వీరస్వామి,చింతకాయల మల్లయ్య, చింతకాయల పర్వతాలు,కొప్పెర లాలయ్య,సప్పిడి సావిత్రి,గడ్డం వెంకటమ్మ, శాంతరా జ్యం,చింతల వెంకటమ్మ, సుశీల కుమారి,లక్ష్మయ్య, దేవకరణ, సైదులు,రేణుక, చింతకాయల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్




### నేడు సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

నేరేడుచర్ల జూలై 9 ప్రభాతవార్త నేరేడుచర్ల లోని సాయిబాబా మందిరంలో ఈనెల 10న గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు బుధవారం తెలిపారు, గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం 600 గంటలకు ప్రత్యేక కాగడ హారతి 630 నుండి బాబా గారికి పంచామృతాలతో అభిషేకం అనంతరం సాయి శివ దాన్యం ఆఫీస్ సహకారంతో పూలతో అలంకరణ అర్చన మధ్యాహ్నం 1200 గంటలకు మధ్యాహ్న హారతి బాబా కు గురు పూజోత్సవం మధ్యాహ్నం 100 నుండి మాజీ సోమప్ప చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు పావని దంపతుల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు

### పచ్చదనం పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన



*హుజూర్ నగర్ టౌన్, జూలై 9, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాలలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 100 రోజుల అభి వృద్ధి ప్రణాళికా కార్యక్రమంలో భాగం గా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అందరూ మొక్కలు నాటి వాటి సంరక్ష ణ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ గుంటిపల్లి శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మేరీగ అశోక్, అధ్యాప కులు బ్రహ్మచారి, శ్రీని వాస్ నరసింహారావు, రవిబాబు రమే ష్, నాగుల్ మీరా, ఉపేంద్ర శోభారాణి, హరుణ జ్యోతి రామమూర్తి, తేజ, తి రుమల రావు నాగమణి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

### తెలంగాణ హరితవనం గా మార్చేందుకు కృషి చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, జూలై 9, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రాన్ని హరితవనంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీతారామచంద్రస్వామి దేవాలయ కమిషనర్ గుజ్జుల కొండా రె డ్డి అన్నారు. బుధవారం పట్టణ పరిధి లోని ఫణిగిరి గట్టు సీతారామ చంద్ర స్వామి దేవస్థానం గట్టు ప్రాంగణం లో అర్చకులు స్థానికులు, దేవాలయ సిబ్బంది తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటితే అవి వృక్షాలుగా మారి నీడని ఇవ్వడం తో పాటు ప్రాణవాయువైన ఆక్సి జన్ మనకు అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో అర్చకులు రంగ భట్టా చార్యులు, మురళీ కృష్ణమాచార్యులు భాస్కరా చార్యులు, దేవాలయ సిబ్బం ది కృష్ణయ్య, జానకి రాములు వీరబా బు తదితరులు పాల్గొన్నారు

## బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన శ్రీవాణివిద్యార్థిని

*నేరేడుచర్ల జూలై 9 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లో ని శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన గుగులోతుపూజిత202526 విద్యా సంవత్సరానికి గాను రాజీవ్ గాంధీ యూనివర్సిటీ అఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ, నిర్మల్ జిల్లా బాసరలో త్రిబుల్ ఐటీ లో ప్రవేశ అర్హత సాధించినట్లు శ్రీవాణి పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాం రెడ్డి బుధవారం తెలిపారు,పదవ తరగతిలో 574 మార్కులు సాధించ్నిదని, కార్పోరేట్ స్థాయి విద్యకు దీటుగా గ్రామీణ ప్రాంతంలోని తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం తమ పాఠశాలకు గర్వకారణమని, ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన పూజిత కు తన అభినందనలు తెలిపారు,గత 202425 విద్యా సంవత్సరంలో కూడా తమ




పాఠశాల విద్యార్థిని చందాలక్ష్మి ౖ ప్రియ కూడా బాసర ట్రిపుల్ ఐటీ లోనే సీట్ సాధించిందని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పట్టణ ప్రముఖులు శ్రేయోభిలాషులు పూజితను అభినందించారు

# దేశవ్యాప్త సమ్మె మోడీ ప్రభుత్వం పై తిరుగుబాటుకు ఆరంభం మాత్రమే

రాజాపేట జూలై 9 ప్రభాతవార్త

కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, రైతు, వ్యవసాయ, మహిళ, విద్యార్థి యువజనుల పరిస్థితి దారుణంగా తయారైందని ఈ పదేండ్ల కాలంలో మోడీ నిరంకుశ పాలనకు నిదర్శనంగా వేల సంవత్సరాల నుండి పోరాడి సాధించిన కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చి పుట్టగొట్టే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని దేశవ్యాప్త సమ్మె మోడీ ప్రభుత్వం పై తిరుగుబాటుకు ఆరంభం మాత్రమే అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు స్వప్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో దేశవ్యాప్త సమస్య సందర్భంగా ర్యాలీ నిర్వహించి గాంధీజీ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసి అనంతరం వారు



మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలు కార్మికుల జీవనస్థితిగతులు అధ్వాన్నంగా మారిపోయి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాయడానికి కార్పొరేట్ సంస్థలకు ప్రైవేటుపరం చేయడం కోసం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మికుల నడ్డి విరిచే ప్రయత్నం బిజెపి చేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వంతో వర్గానికే కాకుండా రైతాంగం వ్యవసాయ కూలీలు మహిళలు విద్యార్థులు యువజనులు పేద మధ్యతరగతి ప్రజలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలను పెంచే జీవో నెంబర్ 282 తీసుకువచ్చి కార్మికులను పెట్టించినట్లు చేయించుకునే ప్రయత్నం చేస్తుందని వెంటనే జీవో నెంబర్ 282 ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు మిషన్ భగీరథ అధ్యక్షులు శగ అశోక్, ఉపాధ్యక్షులు సంతోష్, మహేష్, మల్లేష్, శోభ భూలక్ష్మి రజిత భాగ్యలక్ష్మి పద్మ నవీన్ కృష్ణ శ్రీధర్ బాలకృష్ణ కిష్టమ్మ గౌరమ్మ సత్యనారాయణ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# రాజాపేట లో ఐఎఫ్టియు, ఏఐటియుసి సార్వత్రిక సమ్మె ర్యాలీ..




రాజాపేట జూలై 9 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలో బుధవారం ఏఐటిసి, ఐఎఫ్టియుఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రి క సమ్మె పిలుపు సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. సమ్మెలో భాగంగా రాజాపేట లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి రేగు శ్రీశైలం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూలపోచయ, మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అత్యధికంగా శ్రామిక ప్రజల జీవితాలను వారి జీవనోధిపతి పై దాడి చేస్తుందన్నారు. కేంద్ర కార్మిక సంఘాల సమైక్యతో పనిగంటలు కనీస వేతనాలు సామాజిక భద్రత పని పరిస్థితులను సంబంధించిన కార్మికుల అన్ని ప్రాథమిక హక్కులను దివ్యమైన సవాలుగా స్వీకరించుతుందని అన్నారు. 8 నుండి 10 పెంపున పని గంటల పెంపుకు జీవో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఐఎఫ్టియుసి జిల్లా కార్యదర్శి రేపి శ్రీశైలం మాట్లాడుతూ స్కీం వర్కర్ మధ్యాహ్నం భోజనం, ఇతర కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి ఇంజ హేమలత, జంగా అంజయ్య, ఒగ్గు కరుణాకర్ నంద మల్లేశం, మంగ ఐలయ్య, ఉప్పల్ రెడ్డి బుగ్గ నరసింహులు హేమ బాలరాజు బాషమైన రవి లక్ష్మీ నృపతి కొయ్య బాబు దెయ్యాలసిద్దులు తదితరుల కార్మికులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.. ఐ ఎన్ టి యు సి

ఆలేరు జులై 9 ప్రభాతవార్త

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని ఐఎన్టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల కేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు..ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ల ను తీసుకురావడం వెనుక దేశంలోని కార్మికులను కార్పొరేట్



కంపెనీలకు బానిసలుగా మార్చే కుట్ర దాగి ఉందని దేశంలోని కార్మిక కర్షక శక్తి ఐక్యంగా నిలబడి ఈ కుట్రలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. కార్మికులు తమ హక్కుల కోసం కంపెనీలలో సంఘం పెట్టుకునే హక్కును లేకుండా చేయాలని చూస్తున్నారని అదేవిధంగా కార్మికులు తమ జీతాల పెంపు కోసం తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె లు చేయకుండా బానిసలుగా మారే విధంగా లేబర్ కోడ్లు ఉన్నాయని అన్నారు. ఎన్నో పోరాటాలు రక్త తర్పణాలతో చికాగో అమరవీరుల స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని హక్కును సైతం కాల రాయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులపై కుట్రలు పన్నుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో చేతి వృత్తుదారుల సంఘం జిల్లా కన్వీనర్ బోలాగాని జయరాములు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎం ఏ ఎక్బాల్, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు దుపటి వెంకటేష్, ఏఐకేఎంఎస్ నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, కార్మికులు ఐలి శ్రీను, కాటం రాజు, సిద్దులు, యాదగిరి, ఏలీయా, శివ, బాల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఆలేరు జులై 9 ప్రభాతవార్త

సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల వేడుకలు పురస్కరించుకొని,బుధవారం ఆలేరు పట్టణం లోతెలంగాణ సాంస్కృతిక సారధి యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ కళాజాతలో కళాకారులు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చేపడుతున్న అనేక పథకాల ను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని ఈ సంబరాలలో భాగంగా మహిళా సంఘాలు ఇంకా ఎవరైనా మహిళలు గ్రూప్ లలో చేరని వారు ఎవరైనా ఉంటే వారిని చేర్చుకొని బ్యాంకుల ద్వారా వారికి రుణ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా కట్టుకోలేని



పరిస్థితిలో ఉన్న వారిని గుర్తించి వారికి సంఘం తరఫున రుణాలు ఇవ్వాలని, బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను వృధా కాకుండా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని మంచి లాభాలు పొందాలని సూచించారు నూతన సంఘాలు ఏర్పాటు చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జగన్, వార్డ్ ఆఫీసర్లు ఆర్పీలు మరియు మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

రాజాపేట, జూలై 9 ప్రభాతవార్త



పంచాయతీ రాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క 54వ, పుట్టినరోజు సందర్భంగా బుధవారం రాజపేట మండల నాయకులు నేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు, మీడియా ఇన్చార్జి, ఇంజ ఫౌండేషన్ ఛైర్మన్ ఇంజ నరేష్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సిల్వేరు బాల్ రాజు,మాలోతు విట్టల్ నాయక్, నమిల కేదారీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు గురు పౌర్ణమి వేడుకలు

రాజాపేట,జూలై 9 ప్రభాతవార్త

తేదీ 10వ, తేదీ గురువారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరి చంద్రశేఖర్ గుప్త గారి ఆధ్వర్యంలో విశేష పూజ కార్యక్రమములు జరుగుతాయని ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 8 గంటలకు షిరిడి సాయినాథునికి ప్రత్యేక పంచామృత అభిషేకములు, 10 గంటలకు గురుపాదుకార్చనలు విశేష నైవేద్య నివేదనలు,11 గంటలకు గురుపాదుకా తీర్థ పూజ,11:30 గంటలకు కు పల్లకి సేవ,12 గంటలకు మహదాశీర్వచనంతీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు సాంప్రదాయంగా జరుగుతాయని చెప్పారు. భక్తమహాశయులు అధిక సంఖ్యలో పాల్గొని ..గురు కృప పాత్రులు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు విద్యుత్తు దీపాలు పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు.

# రాజు గుప్తా జన్మదిన వేడుకలు



ఆలేరు జులై 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వాసవి బిజినెస్ గ్రూప్(వీబీజీ) ఫౌండర్ మడిపడిగే రాజు గుప్తా 50వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా వీబీజీ కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చెశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా వాసవి బిజినెస్ గ్రూపు( వీబీజీ) కన్వీనర్ సముద్రాల ఐడియా శ్రీనివాస్. సభ్యులు కస్తూరి వెంకటేష్, సముద్రాల రవి, బెలదే కాశీనాథ్, జిల్లాల శీను, తదితరులు పాల్గొన్నారు

# ఐలయ్య పై చేసిన ఆరోపణలు ఖండిస్తున్నాం

తుర్కపల్లి, జూలై 9 ప్రభాతవార్త

బీర్ల ఐలయ్య పై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



పై మతిభ్రమించి సోషల్ మీడియాలో మెసేజ్లు, వీడియోలు పెట్టడం సరికాదని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి అనేకమంది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారని, ఆడబిడ్డ పిల్లలకు ఆర్థిక సహాయం అందజేశారని అన్నారు. పిల్లల చదువుల కోసం అనేకమంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసిన ఘనత ఆయనదని అన్నారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ అందజేశారని అన్నారు. ఆలేరులో 10 సంవత్సరాలు అగ్రకులాల ఎమ్మెల్యే ఉంటే ఏనాడూ వారిని ప్రశ్నించలేదు కానీ ఓబీసీ నాయకుడు సేవలు చేస్తుంటే ఓర్వలేక అతనిపై అనేక అసత్య ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ఇంకొక్కసారి ఐలయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. ఈ కాంగ్రెస్ నాయకులు నరేందర్, జహంగీర్ పాల్గొన్నారు

# దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతం

*తుంగతుర్తి. జులై 9. ప్రభాతవార్తనియోజకవర్గ*

కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేసిన సిఐటియు, ఏఐటీయూ నాయకులు బుర్ర శ్రీనివాస్, గుగులోతు రాజారాం లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈరోజు దేశవ్యాప్తంగా జరిగే సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు మద్దతునివ్వడం దీని ద్వారానైనా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెనుకకు తీసుకోవాలని అన్నారు. 29 కార్మిక చట్టాల రద్దుచేసి నాలుగు లేబర్ కార్డులను ఏర్పాటు చేయడం వల్ల కార్మికుల యొక్క హక్కులను కాలు రాసినట్టేనని విమర్శించారు. జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలని కోరారు స్కీం వర్కర్లకు నెలకు 26000 కనీస వేతనం ఇవ్వాలని కోరారు. రైతులకు మద్దతు ధర కల్పించాలని ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని అన్నారు. దేశాన్ని కాపాడే




రాజ్యాంగాన్ని సవరించి హిందూ తత్వాన్ని పెంచే విధంగా బిజెపి కుట్రలు చేస్తుందని విమర్శించారు నిత్యావసర వస్తువుల ధరలను నివారించాలని దేశ సంపదను కొద్దిమంది కార్పొరేటర్లకు ఉపయోగపడే విధంగా కాకుండా ఈ దేశంలో ఉన్న 80 శాతం పేద మధ్యతరగతి వర్గాలకు ఉపయోగపడే విధంగా చూడాలని అన్నారు

# 14న జరిగే సీఎం సభను విజయవంతం చేయాలి

*తిరుమలగిరి జూలై 9 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం లో ఈనెల 14న జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని తిరుమలగిరి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ కోరారు. బుధవారం నాడు మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారంతో బుధవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ బహిరంగ సభ ను నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నిర్వహిస్తున్నామని. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 14న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా నాయకులు సంకెపల్లి కొండల్ రెడ్డి, జిల్లా



యువజన నాయకులు కందుకూరి అంబేద్కర్, మార్కెట్ మాజీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ మీడియా, ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేశ్ , నియోజవర్గ మైనార్టీ సెల్ ఎండి ఆఫీజ్,మాజీ ఎంపిటిసి దుప్పల్లి అబ్బాస్, గిలకత్తుల రాము గౌడ్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసిని ప్రైవేటీకరణ యోచనను విరమించుకోవాలి

*సూర్యాపేట టౌన్, జూలై 09, ప్రభాతవార్త:*



భారతీయ జీవిత బీమా సంస్థ ప్రైవేటీకరణ యోచనను విరమించుకొని,ఎల్ ఐసీ ని కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం దారా దత్తంగా అప్పగించే విధానాన్ని విరమించుకోవాలని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎం, రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎల్ఐసి కార్యాలయం వద్ద ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి చేపట్టిన ధర్నాకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఏజెన్సీ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా మద్దతు ప్రకటించగా, సిఐటియు జిల్లా కమిటీ పక్షాన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, 1996 బ్యాచ్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఎల్ఐసి పాలసీలపై విధించిన జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాల్లో క్లెయిమ్ లు చెల్లించకుండా పన్ను ఎగవేత దారులను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించడం సరైంది కాదని ఆక్షేపించారు. కార్మికుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సూర్యాపేట ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్,మోహన్ సింగ్, డి, ప్రభాకర్, కోశాధికారి నరేష్ కుమార్, సహాయ కార్యదర్శి మచ్చ సంజీవయ్య, చాంద్ పాషా, ఎల్లేష్ కుమార్, శంకర్, ఎల్ఐసి ఏజెన్సీ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిల్లంచర్ల కృష్ణయ్య, బోళ్ల వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు సారెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు పరకాల వెంకటరెడ్డి, రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి నీల శ్రీనివాస్, ఐ సి వి యు ఉమెన్ సబ్ కమిటీ సభ్యురాలు సువర్ణ, శివకుమార్, చెరుకు ఏకలక్ష్మి ౹, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

*నూతనకల్.. జూలై 08 ప్రభాతవార్త...*

నేడు మండల కేంద్రంలోని ఉమాదేవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గానికి హాజరు అయ్యే సభను విజయవంతం చేయాలని నేడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బూరేడ్డి సంజీవరెడ్డి బొడ్డుపల్లి అంజయ్య బండపల్లి సాగర్ నకిరేకంటి వెంకన్న నకిరేకంటి మధు చురుకంటి చంద్రారెడ్డి నెల్లూరు మహేష్ కందుకూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



# పట్టణంలోని శ్రీ గణేష్ ఆసుపత్రిలో లేజర్ ట్రీట్మెంట్ సేవలు ప్రారంభం

*సూర్యాపేట టౌన్, జూలై 09, ప్రభాతవార్త*



:ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొట్టమొదటి లేజర్ ట్రీట్మెంట్ సెంటర్ ను బంగారమ్మ ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ గణేష్ ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ ఎం. మీనాక్షి తెలిపారు. బుధవారం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లేజర్ సెంటర్ కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాత శ్రీదేవి బార్ సమీపంలోని శ్రీ గణేష్ ఆసుపత్రిలో లేజర్ సెంటర్ ను ఏర్పాటు చేసి విజయవంతంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ లేజర్ సెంటర్లో హైడ్రాఫిషియల్, డయోలైజర్, క్యూస్విచ్ ఎండియగ్ లేజర్, రిమూవల్ కార్బన్లైజర్ ఫీల్, పిఆర్పి మెత్ తెరపి, గ్రోత్ ఫ్యాక్టర్ తెరపి, లేజర్ డెర్మట్ థెరపీ, లేజర్ లైట్ థెరపీ, పిఆర్పి మీసో తెరపి, కోటరీ కెమికల్ రిడక్షన్ ఫీల్స్, హెయిర్ రిడాక్షన్ వంటి లేజర్ తెరపి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ లేజర్ సెంటర్ ద్వారా జుట్టు రాలడం వంటి సమస్యలకు చెక్ పెట్టడంతో పాటు బట్ట తలపై జుట్టు పెరిగేలా చేసేందుకు అవకాశం ఉందన్నారు. లేజర్ సెంటర్ ద్వారా చేసే అన్ని రకాల చికిత్సలను సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం రవీందర్, హాస్పిటల్ స్టాప్ శేఖర్, నరేందర్, పాషా, స్వాతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

*సూర్యాపేట టౌన్, జూలై 09, ప్రభాతవార్త*

:కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని. సమ్మె సందర్భంగా ఏఐటియు సి జిల్లా ఆఫీసు నుండి కొత్త బస్టాండ్ వరకు ఆశా వర్కర్లు, టైలరింగ్ యూనియన్, రిక్షా కార్మికులు, సివిల్ హమాలి యూనియన్ , యువజన సంఘం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా, పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగాయన్నారు. మరొక వైపు, కార్పొరేట్ కుటుంబాల ఆస్తులు, సంపద ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయని, ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు కార్మిక కోడ్లను అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించారన్నారు. కార్మికులు పోరాడి, అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ రద్దు చేయడానికి నరేంద్రమోదీ ప్రభుత్వం కుయుక్తులు పన్నారన్నారు. కార్మిక వర్గ హక్కులపై జరుగుతున్న దాడిని ప్రజలంతా ప్రజాస్వామ్యం పై దాడిగా భావించాలన్నారు. బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) చట్టాలను పౌర హక్కులపై దాడికి ప్రయోగిస్తున్నారని. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 111 ప్రకారం, కార్మికులు సంఘటితంగా తమ హక్కులను డిమాండ్ చేస్తే, దాన్ని సంఘటిత నేరంగా పరిగణించి, తీవ్రమైన జైలు శిక్షలు, పెనాల్టీలు విధిస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ ఈ చర్యలన్నీ కార్పొరేట్లు అంబానీ, ఆదానీ ల ప్రయోజనాల కోసమే, చట్టాల సంస్కరణలు తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు కార్మిక కోడ్ల రద్దుతో పాటు, రూ. 26,000 కనీస వేతనం, 8గంటల పనిదినం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆశా, అంగన్వాడి తదితర స్కీం వర్కర్స్ రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహణ, మరికొన్ని డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె జరుగుతుందన్నారు.

## కార్మిక సంఘాల దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

*చౌటుప్పల్, జూలై 9 (ప్రభాత వార్త)*




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు బుధవారం తలపెట్టిన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం అయిందని, కార్మిక హక్కులను కాలరాస్తున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. సమ్మె సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు, సిపిఐ, సిపిఎం ల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఐ, సిపిఎం నాయకులు పల్లె శేఖర్ రెడ్డి, గంగాదేవి సైదులు, ఏఐటియుసి, సిఐటియు నాయకులు పిల్లి శంకర్, ఎండి పాషా, బండారు నరసింహ, పంపగల శంకరయ్య, బెడద రమేష్, ఉడత రామలింగం, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, దాసరి యాదయ్య, దాసరి అంజయ్య, మహేశ్వరం యాదయ్య, నందీశ్వర్, నరేష్, నరేష్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### సమ్మెతో కేంద్రానికి కనువిప్పు కలగాలి

*గట్టుప్పల్,9జూలై,ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక,రైతు ప్రజా వ్యతిరేక విధాలపై నిరసన వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన,ర్యాలీలు బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని,కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేబర్‌కోడ్‌ల రద్దుతో ఉద్యోగ భద్రత తొలగించినట్లు ప్రజల ఆస్తులను కార్పోరేట్‌లకు అప్పగించడంతోపాటు కార్మికుల హక్కులను అణచివేసే విధానాలు కొనసాగిస్తే భవిష్యత్తులో గట్టి పోరాటాలకు సిద్ధం కావాల్సి ందేనని,తక్షణమే కేంద్రం తన విధానాలను మార్చకపోతే ప్రజా ఉధ్యమం మొదలవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం,ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ,చేనేత నాయకులు కర్నాటి వెంకటేశం,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కట్ట లింగస్వామి,వ్యకాస నాయకులు కర్నాటి సుధాకర్,రావుల నరసింహ,కెవిపిఎస్ జిల్లా నాయకులు ఖమ్మం రాములు,రైతుసంఘం నాయకులు ముసుకు బుచ్చిరెడ్డి,ఆశావర్కర్స్ యూనియన్ విడం వేదవతి,భీమగాని రాణి భవాని,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏర్పుల సైదులు,కురుమూర్తి,అంజమ్మ,కిన్నెర భారతమ్మ,సిఐటియు నాయకులు పసుపుల చెన్నయ్యబొబ్బలి చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం

### లేబర్ కోడ్ లు రద్దు కోరుతూ మిర్యాలగూడ లో కార్మిక సంఘాల ర్యాలీ

*మిర్యాలగూడ, జూలై 9(ప్రభాత వార్త)*




: కార్మికుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాల నేతలు ముక్త కంఠం తో డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా భాగంగా పలు కార్మిక సంఘాల ప్రతినిధులు బుధవారం మిర్యాలగూడలో భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతమ్ రెడ్డి, వస్కుల మట్టయ్య, బంటు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడే సాయి సన్నిధిలో గురుపూర్ణిమ వేడుకలు

*చింతపల్లి,9జూలై,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని సాయి సన్నిధి శిరిడి సాయినాథుని దేవాలయంలో గురువారం నిర్వహించనున్న గురుపూర్ణిమ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ తెలిపారు.ప్రతి ఏడాదిమాదిరిగానే సాయి దేవాలయంలో ఉత్స వాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. గురుపూర్ణిమ సందర్భంగా సాయి దేవాలయాన్ని నల్లగొండజిల్లానుండే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిద జిల్లాలనుండి భక్తులు వేలసంఖ్యలో పాల్గొనే నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.ఉత్స వాలలో భాగంగా కోటి పుష్పార్చన,పుష్పయాగం,మద్యాహ్నం 12గంటలకు చాముండేశ్వరి గురుదత్తపీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామచరణ్ పీఠాధిపతి,శివకిరణ్ ఆధ్వర్యంలో పుష్పార్చన ,ప్రవచన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు.ఉదయం 5గంటలకు నగర సంకీర్తన,కాగడహారతి,గణపతి హోమం, పంచామృత అభిషేకం,సంస్థాన హారతి,అష్టోత్తరపూజ,9గంటలకు చింతపల్లి ఎక్స్ రోడ్డు నుండి సాయి సన్నిధి వరకు శోభాయాత్ర,భక్తులచే అష్టోత్తరం,సహస్రనామ పూజ,లక్ష పుష్పార్చన,రాత్రి సాయినాథునికి పల్లకి సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు.




## అధికారుల సమన్వయంతో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం పూర్తి చేయాలి

*సూర్యాపేట జూలై09ప్రభాతవార్త:*



జిల్లాలో ఆయిల్ పామ్ సాగు లక్ష ్యం పూర్తి అయ్యో విదంగా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు సమాన్వయం చేసుకొని పని చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ బి బాబు తన సిబ్బంది తొ కలిసి కలెక్టర్ కార్యలయంలో అదనపు కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆయిల్ పామ్ సాగు ఏవిదంగా జరుగుతుందనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాకు ప్రభుత్వం ఇచ్చిన 3000 ఎకరాల లక్ష ్యం పూర్తి అయేలా చూడాలన్నారు. ఆయిల్ పామ్ సాగు పైన ప్రజల్లో అవగాహన కల్పించాలని, రైతులకు నాణ్యమైన మంచి మొక్కలను అందించినట్లు అయితే అధిక దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన శాఖ జిల్లా అధికారి నాగయ్య, ఉద్యాన అధికారులు ఎం మహేష్, వి ప్రమిత పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ తెలంగాణా డి జి ఎం బి యాదగిరి, మేనేజర్ హరీష్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యం రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలి

*సూర్యాపేట జూలై 09 ప్రభాతవార్త*

:ప్రభుత్వ బాలుర జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ బుధవారం రాత్రి సమయంలో సందర్శించి విద్యార్థులతో మాట్లాడి, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో ముందుకు వెళ్లాలని సూచించారు. తరగతి గదిని ప్రయోగశాల లాగా మార్చుకోవాలని, అతి భవిష్యత్తు తరగతి గదితోనే ఉన్నదని అన్నారు. విద్యార్థులకు పండ్లు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్, యస్ ఐ,మహేష్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు, హాస్టల్ నిర్వాహకులు, స్థానిక పౌరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గుడ్స్ రైలు ఢీకొని మహిళ మృతి

*మిర్యాలగూడ. జులై 9 ప్రభాతవార్త*

మిర్యాలగూడ లోని రైల్వే స్టేషన్ లో బుధవారం తెల్లవారుజామున గూడ్స్ రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి(45) చెందిందని రైల్వే ఎస్ ఐ బి.రామకృష్ణ తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం స్టేషన్ లో రైలు ఎక్కేందుకు రైల్వే యార్డు నుంచి రెండవ ఫ్లాట్ ఫామ్ కు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ అక్కడిక్కడే మృతి చెందింది.మృతురాలు బ్లూ జాకెట్, లైట్ ఆరంజ్ కలర్ శారీ ధరించి ఉన్నది. తెలుపు రంగు వర్ణం, ఎత్తు 5. 4 ఉన్నది. వివరాలు తెలిసిన వారు సమాచారం ఇవ్వగలరని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు .

## 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

*కొండమల్లేపల్లి,9జూలై,ప్రభాతవార్త:*

కార్మిక,రైతు వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి డిమాండ్ చేశారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకోలు నిర్వహించారు.వేతనాలు చెల్లింపుచట్టం,కనీస వేతన చట్టం పోరాడి సాధించుకున్న కార్మిక సంఘాల చట్టాలను మోడీ ప్రభుత్వం కార్మికులకు ఉరితాడు లాగా చేసిందని విమర్శించారు.కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో మరింత పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు,ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకకులు హరి,కల్లు చరణ్‌రెడ్డి,రమావత్ సోమ్లా,వెంకటయ్య,ఆటోసంఘాల నాయకులు ఆదిరాల శ్రీను,పంగ శ్రీరాములు,జంగయ్య, రమావత్ బాలు,బావోజీ,బోడ శంకర్,వెంకటయ్య,తదితర కార్మికులు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి

*తుంగతుర్తి . జూలై 9. ప్రభాతవార్త.*

అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోని రేషన్ కార్డులు అందిస్తుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 14న తిరుమలగిరిలో జరిగే సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నట్లు తెలిపారు.గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రేషన్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని, సన్న బియ్యం పథకం దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, రైతులకు రుణమాఫీ, పెట్టుబడి సహాయం కింద ఎకరానికి రూ.12000 ఇస్తూ రాష్ట్రంలో ప్రజా రంజక పాలన కొనసాగిస్తుందన్నారు. ఈనెల 14న తిరుమలగిరిలో జరిగే ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయాలని కోరారు. నేడు మండల కేంద్రంలోని ధనలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్



లో నిర్వహించే ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఎనగందులసంజీవ, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, కాంగ్రెస్ నాయకులు, కొండ రాజు, పెద్దబోయిన అజయ్. కలకోట్ల మల్లేష్, జై భీమ్ జై బాబు సమిధన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, కటకం వెంకటేశ్వర్లు, బొంకూరి రమేష్, ప్రవీణ్ రెడ్డి, అబ్దుల్, కటకంసూరయ్య, మాదరబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

*తిరుమలగిరి జూలై 9 ప్రభాతవార్త.*



కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న చట్టాలనూ రద్దు చేయాలని దేశవ్యాప్త సారత్రిక సమ్మె సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో బుధవారం నాడు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకులు పోలెబోయిన కిరణ్, సామాజిక తెలంగాణ నాయకులు కొత్తగట్టు మల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య, కడారి లింగయ్య, సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి నాయకులు కే సోమేష్, బచ్చు విజయ్, మిట్టపల్లి లక్షి ్మ వనం సోమయ్య చిత్తలూరు సోమయ్య, పానుగంటి శీను కందుకూరి సుధాకర్ నిర్మల ఎల్లమ్మ గుగులోతు సంగుల మద్దల మహేష్ పత్తి పురపు సుగుణ ప్రసాదు అంగోతు లక్ష ్మణ్ మరియు తిరుమలగిరి మున్సిపల్ కార్మికులు ఆవుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ రికార్డుల పై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన

*నూతనకల్... జూలై 08 ప్రభాతవార్త..*



గ్రామపంచాయతీ రికార్డులపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు డి ఎల్ పి ఓ నారాయణరెడ్డి తెలిపారు బుధవారం మండల పరిధిలోని దిర్శన పెల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులకు గ్రామపంచాయతీలో రిజిస్టర్లను ఏ విధంగా నమోదు చేస్తున్నారో ఆ నమోదు ప్రక్రియలను అడిగి ఏ విధంగా నమోదు చేయాలో వారికి పలు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు అనంతరం నర్సరీ ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## కొత్త.సంఘాలు ఏర్పాటు చేయాలి

*. తిరుమలగిరి జూలై 09. ప్రభాతవార్త.*



మహిళలతో కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రణాళికతో ముందుకుసాగుతున్నామని మున్సిపల్ కమీషనర్ మున్నీరు అలీ అన్నారు. బుదవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళిక లో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం లో కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయాలనే ఉద్దేశ్యం తో ప్రతి మహిళ కూడా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశం తో సంఘంలోని మహిళలను కొత్త సంఘాలుగా ఏర్పాటు చేయాలని, వీది వ్యాపారాలు చెసేవారిని సర్వే చేసి సంఘాలను ఏర్పాటు చేసి వారికి కూడా రుణాలు ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎమ్ సి రేణుక, సంధ్య ఆర్ పి లు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

*.నాగారం జూలై 9 ప్రభాత వార్త*

ఈ నెల14 తేదిన తిరుమలగిరి లో సిఎం రేవంత్ రెడ్డి చే రేషన్ కార్డులు పంపిణీ భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలి అని నాగారం మండల యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు హుస్సేన్ అన్నారు. ఈ సభను ప్రజలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు.స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ తుంగతుర్తి నీ అభివృద్ధి పథం లో నడిపిస్తున్నాడు అని అన్నారు.తుంగతుర్తి నియోజక వర్గం లో స్వయంగా ముఖ్య మంత్రి చే రేషన్ కార్డులు పంపిణీ చేయించడం స్థానిక శాసన సభ్యులు గొప్ప తనానికి నిదర్శనం అని అన్నారు.విద్య వంతులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి అని కోరారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి.

*నాగారం జూలై 9 ప్రభాత వార్త*



కేంద్రంలో మూడవసారి అధికారం లోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుధవారం నాగారం మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సార్వత్రిక సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కార్మిక సంఘాల తో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కోతలు పెట్టిందన్నారు. సామాన్యులపై బారాలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడుదారులకు ఐదు వేల కోట్లు రాయితీ ప్రకటించింది అన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలు పట్టించుకోలేదన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న ఏడాదికి పన్నెండు వేల రూపాయలు నేటికీ అమలు కాలేదు అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరిచి పదహారు రకాల నిత్యవసర వస్తువులను పేదలందరికీ అందించాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఈ పదకొండు సంవత్సరాల కాలంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు

## సూర్యాపేట దంతాలపల్లి రోడ్డుపై రాస్తారోక

*మద్దిరాల:జులై 9:ప్రభాత వార్త:*

ఆర్ఎస్ఎస్ , మోడీ ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై బుధవారం నాడు మద్దిరాల మండల కేంద్రంలో ఐ ఎఫ్ టి యు,సి ఐ టి యు, ఏ ఐ కె ఎం ఎస్, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెలో భాగంగా భాగంగా సూర్యాపేట దంతాలపల్లి మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు నాగెల్లి రామ నర్సయ్య, కె వి పీఎస్ జిల్లా అధ్యక్షులు కోట గోపి ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రజల సంపదతో నిర్మించినటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తూ చౌక ధరల కు అంబానీ అదానీ లకు దార దత్తం చేస్తుందని,కార్పోరేట్ లకు ఊడిగం చేస్తుందని అన్నారు. ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని అన్నారు. అనేక పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి యాజమాన్యాలకు అనుకూలంగా సవరణలు చేశారని ఇది కార్మిక వర్గానికి తీవ్ర ప్రమాదకరమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్ లలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం ను చేర్చి వారి హక్కులను నిరాకరిస్తూ సంక్షేమ పథకాలను దూరం చేస్తున్నారని ఆ బోర్డు ను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్ప చెప్పుటకు కుట్ర పన్ను తున్నారని విమర్శించారు. కార్మిక వర్గానికి ఉపాధి భద్రత సామాజిక భద్రత లేని నేపథ్యంలో కార్మిక చట్టాలను, హక్కులను హరించడం సిగ్గుచేటు అన్నారు

## రోడ్డు వెడల్పు పనులను వెంటనే ప్రారంభించాలి

*తుంగతుర్తి. జులై 9. ప్రభాతవార్త.*



కేంద్రంలోని మెయిన్ రోడ్డు కు టెండర్ పూర్తి అయినా రోడ్డు వెడల్పు పనులను వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై పొర్లు దండాలు పెడుతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.3.50కోట్లతో రోడ్డు వెడల్పు , సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసేవిధంగా పని మంజూరీ చేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.తదనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వం, అధికారులు స్పందించి రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని రమేష్, కడారి దాసు, గుడిపాటి వీరయ్య, గాజుల యాదగిరి, మాజీ సర్పంచులు కొండగడుపుల నాగయ్య, వీరోజీ, రాములు నాయక్, మల్లెపాక రాములు, సోమేశ్, తడకమళ్ల రవికుమార్, గోపగాని వెంకన్న, వెంకటేష్, మల్లేష్, సాయికిరణ్, వెంకన్న, అశోక్, మల్లిఖార్జున్, జాని తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి పల్లకి సేవ ఊరేగింపు

*తుంగతుర్తి. జులై 9.ప్రభాతవార్త.*

కేంద్రంలో శ్రీ షిరిడి సాయిబాబా మందిరం ఆధ్వర్యంలో గురుపౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకొని సాయి పల్లకి సేవ ఊరేగింపు బుధవారం ఘనంగా నిర్వహించారు. పల్లకీ సేవ శోభయాత్రకు అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుగులోతుబాలాజీ, భారతి, అర్చకులు గుగ్గిళ్ళ రామాచార్యులు, ఎనగందుల గిరి, గుగులోత్ రమేష్. ఉమేష్, శంకర్ మహిళా భక్తులు పాల్గొన్నారు.



# నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

## రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

బీబీనగర్, జులై 9 ప్రభాతవార్త

:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్, నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని, పని గంటలను పెంచే జీవో నెంబర్ 282 ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 నిర్ణయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో లో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తా నుండి పోచంపల్లి రోడ్డు చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించి రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు, యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులను నయా బానిసలుగా మార్చుతుందని వెంటనే వాటిని రద్దు చేసి పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దని అన్నారు. ధరల పైన నియంత్రణ పెంచి నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గాడి శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు కందాడి దేవేందర్ రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు ఎరుకలి బిక్షపతి, చింతల సుబ్బారెడ్డి, పాండు, గడ్డం ఈశ్వర్, పొట్ట యాదమ్మ, పాశం బాలయ్య, మంద యాదగిరి, సిలువేరు రమేష్, పలుగుల మునీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ అంజయ్య, బాలరాజు, షాహిదా, శారద, శోభ, అరుణ, రాధిక, పద్మ, అంజమ్మ, మైసమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

వలిగొండ జూలై 9 ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు లబ్ధిదారులకు సూచించారు. బుధవారం మండలంలోని నాతర్లగూడం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తున్న పనులను పరిశీలించారు. బిస్మెంట్ లెవెల్, పిల్లర్ లెవెల్, స్లాబ్ లెవెల్ పూర్తి అయిన లబ్ధిదారులకు విడుదలవారీగా 5 లక్షల రూపాయలు ఖాతాల్లో ప్రతి సోమవారం జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కమిటీలు వేసామని మేస్త్రీలు ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా ఒక రేటు నిర్ణయించడం జరిగిందన్నారు. సీకు, సిమెంటు, స్టీలు, ఇటుక కూడా తక్కువ రేటులో ఇవ్వాలని సంబంధిత యజమానులకు చెప్పడం జరిగిందని అన్నారు. ఇసుకకు ఎలాంటి అడ్డంకులు జరగకుండా అధికారులు చూసుకోవాలని ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగిందని యదేచ్ఛగా ఇండ్ల నిర్మాణం చేసుకోవాలని అన్నారు. మేస్త్రీలు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఏపీవో పరశురాం, ఏపీఎం జానీ, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం పూర్తి చేయాలి

సూర్యాపేట, జూలై 9, ప్రభాతవార్త:

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు లక్ష  ్యం పూర్తి అయ్యే విదంగా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు సమాన్వయం చేసుకొని పని చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ బి బాబు తన సిబ్బంది తో కలిసి కలెక్టర్ కార్యలయంలో అదనపు కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆయిల్ పామ్ సాగు ఏవిదంగా జరుగుతుందనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాకు ప్రభుత్వం ఇచ్చిన 3000 ఎకరాల లక్ష  ్యం పూర్తి అయేలా చూడాలన్నారు. ఆయిల్ పామ్ సాగు పైన ప్రజల్లో అవగాహన కల్పించాలని, రైతులకు నాణ్యమైన మంచి మొక్కలను అందించినట్లు అయితే అధిక దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన శాఖ జిల్లా అధికారి నాగయ్య, ఉద్యాన అధికారులు ఎం మహేష్, వి ప్రమిత పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ తెలంగాణా డి జి ఎం బి యాదగిరి, మేనేజర్ హరీష్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యం రాజు సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి

మేళ్లచెరువు జూలై 9 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం సీపీఎం, సిఐటియు, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు, ర్యాలీలు, సభలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను, కార్మిక చట్టాల ప్రైవేటీకరణ చర్యలను వ్యతిరేకి స్తూ భారీ స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ముఖ్య నాయకులు వట్టెపు సైదులు,భావన ఆదినారాయణ లు మాట్లాడుతూ కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌లు ఎత్తివేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇఎస్ఐ మరియు పిఎఫ్ అన్ని రంగాల వారికి ఇవ్వాలని, గ్రామ పంచాయితీ ఉద్యోగుల 4 నెలల వేతనం వెంటనే ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యల గురించి, హక్కుల గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో సాదా వెంకన ., బాలాజీనాయక్, శ్రీనునాయక్, శ్రీల త, కువ వారి, ఉప్పల మ్మ, సైదులు, కిరణ్, జనిగె వెంకటేశ్వర్లు, అన్నెపంగు వెంకన్నతోపాటు భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ సుదర్శన హోమములు పూర్ణాహుతి

మేళ్లచెరువు జూలై 9 ప్రభాతవార్త



శ్రీగోదా భూనీళ స ే ు త ే శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేం చేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో బుధవారం సందర్భంగా శ్రీసుదర్శన హోమములు, పూర్ణాహుతి, అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు,కీర్తన లు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీఅరకల గణపతి దేవాలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న విజయ గణపతి దేవాలయంలో లక్ష్మీగణపతి హోమములు, అర్చనలు, అభిషేక ములు, మంగళ హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృ ష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిర ణ్‌శర్మ, స్వర్ణ యాజివెంకట నారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కు మారాచారు ్యలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగుల ధర్నా

చౌటుప్పల్, జూలై 9 ప్రభాతవాకేంద్ర




ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ వ్యతిరేక విధానాలకు విరుద్ధంగా కేంద్ర విద్యుత్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ డివిజన్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ ధర్నాలో డివిజనల్ ఇంజనీర్ డిఎస్ మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులందరూ ఏకమై పోరాటం చేయాలని, ప్రైవేటు సంస్థలు విద్యుత్ సంస్థలను నిర్వహించడం సాధ్యం కాదన్నారు. ఒరిస్సాలో విద్యుత్ సంస్థలు ప్రైవేటీకరణ చేసినప్పుడు జరిగిన పరిణామాలు అందరికీ తెలుసునని, అందుకోసం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులందరూ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ ధర్నా కార్యక్రమంలో 1104 యూనియన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి, ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు బోయ మల్లేష్, జే నరసింహ, 327 యూనియన్ నాయకుడు విజయ్ కుమార్ మాట్లాడగా పి.తిరుమలయ్య, మీర్జా షకీల్ బేగ్, సురేందర్ రెడ్డి, అశోక్, అక్బర్, సంతోష్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్, యస్. సత్యనారాయణ, మిస్బావుద్దీన్, మల్లేష్, వెంకటేష్, నరసింహ, శ్రీనివాస్, జాంగిర్, సత్తిరెడ్డి వెంకటాచారి, రాములు, రామాంజనేయులు, పి విశాల, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అనిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్

*గరిడేపల్లి, జూలై 9, ప్రభాతవార్త*

:గ్రామాలలో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్ కోరారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని ఈ



సమయంలో పశువులకు వివిధ రకాల వ్యాధులు, ఇన్ఫెక్షన్లు సోకుతాయని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పశువుల యజమానులు వైద్య శిబిరాలకు పశువులను తీసుకొచ్చి వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని కోరారు. పశువులకు సోకిన వ్యాధులకు పశు వైద్యాధికారుల సలహాలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ ముఖ్ ను మార్కెట్ కమిటీ డైరెక్టర్ నందిపాటి కోటయ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నట్టే జానకి రాములు, కటకం వేణు, నేలపట్ల వెంకటేశ్వర్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రఘుపతి రెడ్డి, ఎం ఏ గని, పశు వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, జయసుధ, నవీన్ కుమార్, రవి, వెంకటేశ్వర్లు, నందిపాటి నరేష్, చిలుక పిచ్చయ్య, లక్ష్మణ్, ప్రశాంత్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట గుర్తింపు కార్డు కొరకు రైతులు నమోదు చేసుకోవాలి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) జూలై 9:*



భూమి కలిగిన ప్రతి ఒక్కరూ రైతు విశిష్ట గుర్తింపు కార్డ్ కొరకు నమోదు చేసుకోవాలని బుధవారం మండల వ్యవసాయ అధికారీ శశాంక్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. మండల విస్తరణ అధికారులు ఆయా గ్రామాలకు వస్తున్నారని విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కు అనుసంధానమైన ఫోన్ నెంబర్ అధికారుల వద్దకు తీసుకు వెళ్ళి నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈ విశిష్ట గుర్తింపు కార్డు 11 అంకెలను కలిగి ఉంటుందని, పీఎం కిసాన్ 20 విడత నిధులకు ఈ గుర్తింపు నెంబర్ ప్రామాణికం అని తెలిపారు. రైతుల విశిష్ట సంఖ్యకు రాష్ట్రంలో అమలయ్యే రైతు భరోసా, రుణమాఫీ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసినట్లు మండల వ్యవసాయాధికారి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు వేదికల వద్ద ఉంటున్నారని, లేని యెడల గ్రామాల్లోకి వస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ విశిష్ట గుర్తింపు కార్డు నెంబర్ ప్రామాణికం కానుందని పేర్కొన్నారు. తెలంగాణలో అగ్రిస్టాక్ ఫార్మర్ రిజిస్టర్ పేరుతో ఈ ప్రక్రియ అమలు కావడం జరుగుతుందని , అందరూ వీలైనంత త్వరగా అధికారులకు సహకరించి రైతు విశిష్ట గుర్తింపు కార్డు కు నమోదు చేసుకోవాలని సూచించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*తుర్కపల్లి, జూలై 9 ప్రభాతవార్త*



త్తుర్కపల్లి మండలంలో మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన మరో కిరణాలు రిపోర్టర్ పుట్ట ఆంజనేయులు తండ్రి పుట్ట ఐలయ్య మరణించడంతో పాటు మాదాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు జాలిగామ రాజు తల్లి మరణించడంతో రెండు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, సాగర్ల పరమేష్ యాదవ్, నల్ల శ్రీకాంత్ , గుంటి శ్రీశైలం, రాజేష్ నాయక్ బద్దు నాయక్, మోతీరాం నాయక్, మేకల బాలకృష్ణ, లచ్చి రామ్ నాయక్ పాల్గొన్నారు

## న్యాయ సహాయ కేంద్రాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి, జూలై 9 ప్రభాత వార్త*



న్యాయ సహాయ కేంద్రాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని న్యాయ విజ్ఞాన సదస్సు సంస్థ కార్యదర్శి వి మాధవి లత అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు సూచనల మేరకు మాదాపూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రజలకు వ్యవసాయ సంబంధిత చట్టాలు వినియోగదారుల సంక్షేమ చట్టాలు,,కల్తీ విత్తనాలు వాటికి సంబంధించిన శిక్షలు అట్టి నేరాలపై శిక్షలు, బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహ నిషేధ చట్టము, పర్యావరణ పరిరక్షణ చట్టాలు, ఫ్రోక్సో చట్టాలు, కనీస వేతన చట్టాలపై అవగాహన కల్పించారు. దైనందిన చట్టాలపై వారు అడిగిన వాటికి సమాధానాలు అందించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ చట్ట పరిరక్షణ మద్దతు కేంద్రాన్ని ప్రారంభించారు. న్యాయ సహాయ న్యాయమూర్తి నాగరాజు న్యాయ సహాయం పొందడానికి అర్హతలు తెలియజేసి న్యాయ సహాయ సహాయ కేంద్రా నిర్వహణను తెలియజేశారు. ఈ కేంద్రంలో న్యాయ సహాయము సలహాలు అందించడానికి న్యాయ సహాయ న్యాయవాది నాగరాజు, ఈరాలాల్ మోనిక లు సహాయం అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర్ల వెంకటేష్ మాదాపూర్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పర్యావరణ చట్టం తెలియజేసి మొక్కలను నాటారు. అనంతరం చీకడమామిడి గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించి బాలల హక్కులు , ర్యాగింగ్ చట్టాలు, మాదకద్రవ్యా నిషేధం వాటి దుష్ఫలితాలు, విద్యాహక్కు చట్టం, పర్యావరణ పరిరక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవగాహన కల్పించారు. గ్రామంలో ఆధార్ కార్డు లేని చిన్నపిల్లలను గుర్తించి వారికి ఆధార్ కార్డు నమోదు చేయుటలో వికలాంగులైన విద్యార్థులను గుర్తించి వారికి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడంలో తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తక్యుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా సీత్లా భవాని పండుగ

*మేళ్లచెరువు జూలై 9 ప్రభాతవార్త*

మండలంలోని హేమ్లతండా, జగ్గుతండాలలో బుధవారం గిరిజనులంతా భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయ దుస్తులతో సీత్లా భవాని పండుగను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. పాడి పంటలు పుష్కలంగా లభించాలని, గిరిజన కుటుంబాలు అందరు ఆరోగ్యంగా జీవించాలని మొక్కుకున్నారు. అన్నప్రసాద విత రణ, సాంప్రదాయ నృత్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బాణోత్ సుధాకర్ నాయక్,వంశీ నాయక్,రామారావు నాయక్,నాగరాజు నాయక్,బోడు నాయక్,శ్రీను నాయక్,సక్రునాయక్, హన్య నాయక్,నర్సింహ నాయక్,శోభన్ నాయక్,సైదానాయక్, కేమా నాయక్,జామ్లానాయక్,అశోక్ నాయక్,నాగరాజు నాయక్తోపాటు పెద్ద సంఖ్యలో గిరిజన కుటుంబాలు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాల బహుకరణ



*నేరేడుచర్ల జూలై 9 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని గ్రంథాలయానికి బుధవారం క్రాంతిని కేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, న్యాయవాది సుంకర క్రాంతి కుమార్ దివంగత మాజీ శాసనసభ్యులు ఆరిబండి లక్ష్మీ ్మనారాయణ జ్ఞాపకార్థం 10 వేల రూపాయల విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలను బుధవారంఅందజేశారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు విద్యతో పాటు పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఈ పుస్తకాలు దోహదపడతాయి అన్నారు మెరుగైన విద్య అందించేందుకు అధ్యాపకులు విశేష కృషి చేస్తున్నప్పటికీ విద్యార్థులు భవిష్యత్తులో స్థిరపడేందుకు కావలసిన ఫోటి పరీక్షల పుస్తకాలు అందజేశామన్నారు. ఈకార్యక్రమంలో ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ, మత్స్య సహకార సంఘం జిల్లా కోఆర్డినేటర్ పేరబోయిన వీరయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నందిగామ రత్నకుమార్, సామాజిక కార్యకర్తజింకల భాస్కర్, జంపాల శ్రవణ్, కాసాని నాగరాజు, అధ్యాపకులు సైదులు, ప్రణతి, జానకి రాములు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి ఆగ్రోస్ డీలర్స్ ఎంప్లాయిస్ చేయూత



*నేరేడుచర్ల జూలై 9 ప్రభాతవార్త*

ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన నేరేడుచర్ల మండలం పీర్ సాబ్ గూడెం గ్రామానికి చెందిన రైతు షేక్ ఉస్మాన్ కుటుంబానికి ఆగ్రో ఎంప్లాయిస్, డీలర్స్ 51 వేల రూపాయలనగదు మండల వ్యవసాయ అధికారి జావేద్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేసి చేయూతనిచ్చారు,ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల జయలక్షి ్మ ఫెర్టిలైజర్స్ యజమాని పోలా సతీష్ గడ్డిపల్లి పూర్ణిమా ఫెర్టిలైజర్స్ కందిబండ వెంకన్న,యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి ,కోరమండల్ రాంరెడ్డి, సుభాన్ నరేష్ ,జైతురాం, నరసింహారెడ్డి,గౌతమ్,వెంకన్న రాంప్రసాద్, పి.వెంకన్న సైదులు అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమ్మ పండుగ

*తుర్కపల్లి, జూలై 9 ప్రభాతవార్త*



త్తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో దుర్గమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, మండల ఉపాధ్యక్షుడు కసిర బోయిన బాలయ్య, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామ్ మూర్తి లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు

## విద్యార్థులను తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలి



మేళ్లచెరువు జూలై 9 (ప్రభాతవార్త)

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కందిబండ, రామాపురం ,రేవూరు గ్రామాలలో గల ఉన్నత పాఠశాలల్లో బుధవారం జరిగిన తల్లిదండ్రుల సమావేశాలలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. విద్యార్థులు ప్రతిరోజు 24 గంటల్లో సుమారు 9 గం.లు పాఠశాలలో ఉంటారని, మరియు సుమారు 15 గం.లు ఇంటిలో ఉంటారని, సెలవు దినాలలో పూర్తిగా ఇంటిలో ఉంటారని, కాబట్టి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రతిరోజు ఉమ్మడిగా శ్రద్ధగా కృషిచేసి విద్యార్థులకు సభ్యత, సంస్కారం, క్రమశిక్షణ, మర్యాద, సత్ప్రవర్తన నేర్పాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ బోధనలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు రోజులు కోడిగుడ్లు, రాగిజావ, అనేక రకాల పోషకాహారములు అందిస్తున్నామని, రెండు జతల స్కూల్ డ్రస్‌లు ఉచితంగా ఇస్తున్నామని, క్రీడా ప్రాంగణములు, క్రీడా సామాగ్రి, మినరల్ వాటర్ ఇంకా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా 1వ తరగతి నుంచి 10వ తర గతి వరకు గ్రామాలలో ఉచిత విద్యను అందిస్తున్నామని, ఇదిగాక అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రభుత్వ పథకా లను సుదీర్ఘంగా వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న అనేక రాయితీలు, అనేక సౌకర్యాలు ఉపయోగించుకొని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. గ్రామాల్లోని విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సమావేశాలలో ప్రధానోపాధ్యాయులు గంపల అనిల్ కు మార్,భూక్య రాములు నాయక్, షేక్ ఫాతిమాబేగంతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు,స్కూల్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె తో మోడీకి కనువిప్పు కలగాలి



హుజూర్‌నగర్ రూరల్,జూలై09,(ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి బ్రహ్మం వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని లింగగిరి లో సార్వత్రిక సమ్మెకు మద్దతుగా అన్ని రంగాలలో పనిచేసే కార్మికుల తో కలిసి సమ్మె లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి బ్రహ్మం ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేతిలో పెట్టే విధంగా కొమ్ము కాయడం దారుణమని మండిపడ్డారు.కార్మిక వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేయాలని సూచించారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికులు, రైతులు, ప్రజాసంఘాల నాయకులు, పార్టీ నాయకులు, మేధావులు పాల్గొని విజయవంతం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనరసమ్మ ప్రజా సంఘాల నాయకులు నెట్టి వెంకటేశ్వర్లు,పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, షేక్ సైదా, మాదూరి నరసింహాచారి, చందాల బిక్షం, సిద్దెల వెంకటయ్య, బండి గోపి, షేక్ నాగుల మీరా ,షేక్ రహీం, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదల జీవితాలకు వెలుగు



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 9 (ప్రభాతవార్త)

సిఎం సహాయనిధి పథకం పేదల జీవితాలలో వెలుగులు నింపుతుందని 14వ వార్డు కాంగ్రెస్ నాయకురాలు, సోషల్ మీడియా ప్రతినిధి దగ్గుపాటి కవిత బాబూరావు అన్నారు. బుధవారం 14వ వార్డుకు చెందిన జడ భవాని సుధీర్ దంపతుల కుమార్తె నిశితకు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మం జూరైన రూ.40 వేల చెక్కును లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల వైద్య చికిత్స కోసం సిఎం సహ యనిధి నుంచి ఆర్థిక చేయూత అందించడం హర్షణీయమన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు అందుతు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోలపూడి దయాకర్,కళ్యాణ్,దేశబోయిన వెంకన్న,మామిడి బెంజిమన్,అల్వాల ఉపేందర్,సిపిఐ నాయకులు సోమగాని కృష్ణ,మంగతాయి.కరుణమ్మ,పద్మ,మరియమ్మ,సరోజన తదితరులు పాల్గొన్నారు.

## శారీరక వ్యాయామంతోనే ఆరోగ్యమైన జీవితం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 9 (ప్రభాతవార్త)



శారీరక వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యమైన ఉల్లాసమైన జీవితం పొందవచ్చని సిఐ జి.చరమందరాజు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో సంజయ్ ఫిట్‌నెస్ జిమ్ సెంటర్‌ను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ యువత జీవన విధానంలో భాగంగా ఆటలు, వ్యాయామం, యోగా వంటి వాటితో శరీరాన్ని దృఢంగా చేసుకొని అన్ని రకాలుగా ఫిట్‌నెస్ పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు సం జయ్,అజయ్,రాజ్‌కుమార్,శ్రీను,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా శక్తి సంబరాలు

తుర్కపల్లి, జూలై 9 (ప్రభాత వార్త)



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సమైక్యలో ప్రత్యేక న వ మా వే శా న్ని ఏర్పాటు చేశారు. ఈ ఈ కార్యక్రమంలో సెర్ప్ వసంత సేన, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జంగారెడ్డి, డిపిఎం లు రవీందర్, ప్రభాకర్, జిల్లా ఎపిఎం మల్లేష్, మండల ఏపీఎం యాదగిరి, సీసీలు పరశురాం, శివకుమార్లు పాల్గొన్నారు. అనంతరం ఎన్ ఐ ఆర్ డి ఆధ్వర్యంలో త్రిపుర రాష్ట్రం నుంచి వచ్చిన బ్యాంక్ మేనేజర్ల సమూహం ఎస్ హెచ్ జి సభ్యులతో సమావేశం నిర్వహించారు

## విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ

తుర్కపల్లి, జూన్ 9 (ప్రభాత వార్త)

తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి మాలతి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్టులు, డైరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యున్నత విద్య విద్యార్థులకు అందుతుందని తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు శ్రీధర్, లక్ష్మణ్, సి ఆర్ పి వీరస్వామి, చందర్, శీను, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొడారి సుమలత భవాని పాల్గొన్నారు

## బాలికల పాఠశాలలో ఔషధ మొక్కల వనం ఏర్పాటు



హుజూర్ నగర్ టౌన్, జూలై 9, (ప్రభాతవార్త) :

హుజూర్ నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ అండ్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూ షన్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కల ను నాటారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రతి పాఠశాలలో పచ్చ దనం తో పాటు ఔషధ మొక్కలు ఏర్పాటు చేసి వాటి యొక్క ప్రాధాన్య త ను విద్యార్థులకు తెలియజేయాల్సి న అవసరం ఉందని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద పేర్కొన్నారు. విశ్రాంత డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీయుద్దీన్ చొరవ సూచ నతో పాఠశాలలో ప్రత్యేక ఔషధ మొక్కలు నాటి ఔషధ వనం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రధానోపాధ్యా యురాలు జయప్రద అన్నారు. ఈ కార్యక్రమంలో మెంటార్ టీచర్ జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాయురాలు శైలజ, సీజీఆర్ అడ్మిన్ ఆఫీసర్ అనుదీ ప్, కోఆర్డి నేటర్ మామిడి శంకరయ్య కత్తి కోటయ్య, స్కూల్ ఎర్త్ లీడర్స్, యంగ్ ఎర్త్ లీడర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి:

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త :

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తక్షణం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేసినారు. బుధవారం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశ వ్యాపిత సమ్మెలో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన వందలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి భువనగిరి చౌరస్తాలో రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించిన అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు, స్కీం వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేసి నెలవారి కనీస పెన్షన్ రూ. 9 అందించాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాలకు సామాజిక భద్రత కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, జాతీయ పెన్షన్ పథకం, ఏకీకృత పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని అన్నారు. బోనస్, ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపులకు సంబంధించిన పరిమితులన్నింటినీ తొలగించాలనీ, గ్రాట్యుటీ పరిమాణాన్ని పెంచాలని కోరారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలకు దరఖాస్తు చేసిన 45 రోజుల్లో రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలను నియంత్రించి ఆహారం, మందులు, వ్యవసాయ వనరులు, యంత్రాలు వంటి అత్యవసర వస్తువులపై జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్ పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని గణనీయంగా తగ్గించాలని, ఆహార భద్రతకు హామీ ఇచ్చి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పర్చాలని డిమాండ్ చేసినారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని అన్నారు. ఎరువులు , విద్యుత్ సబ్సిడీలపై రైతులకు చట్టపరమైన హామీ ఇవ్వాలని అన్నారు. సమగ్ర రుణ మాఫీ, పంట బీమా పథకాలు అమలు చేయాలని, చారిత్రిక రైతుల ఆందోళనను నిలిపివేసిన సమయంలో ఎస్కే ఎమ్మ కు కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసినారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో పెట్టాలని, అందరికీ ఉచిత విద్య, వైద్యం, నీరు, గృహవసతి అందించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కోట రామచంద్రారెడ్డి ప్రసాద్ విష్ణు పగిళ్ల లింగారెడ్డి వడ్డేపల్లి యాదగిరి దుబ్బాక జగన్ వెంకటమ్మ అంజవ బాబు స్వామి శంకర్ ఉపేందర్ అంగన్వాడి ఉద్యోగులు వసంత పారిజాత శోభ కవిత భవన నిర్మాణ సంఘం నాయకులు లింగయ్య నరేష్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు సత్తయ్య ధనుంజయ ఎస్ఎఫ్ఐ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి సిఐటి నాయకులు బుగ్గ లక్ష్మయ్య గూడూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో చైతన్యం చేయడమే పోలీస్ ప్రజా భరోసా లక్ష్యం

## కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి





*అనంతగిరి జులై 09 ప్రభాత వార్త:*

ప్రజలను చైతన్యం చేయడమే పోలీస్ ప్రజా భరోసా లక్ష్యమని సీఐ రజిత రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని పాలవరం గ్రామంలో ఎస్సై నవీన్ కుమార్ ఆద్వర్యంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి హాజరై మాట్లాడారు గ్రామాల్లో సామాజిక అంశాలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల సహకారం లేకుండా పోలీస్, న్యాయ వ్యవస్థ పటిష్టంగా పని చేయడం సాధ్యపడదన్నారు. ప్రజలంతా చట్టాన్ని గౌరవిస్తూ, అన్యాయాన్ని సహించకుండా ముందుకు వస్తే పోలీస్ శాఖ మేమున్నామంటూ భరోసా ఇస్తుందన్నారు. ప్రజల సహకారం లేకుండా పోలీస్ వ్యవస్థ పటిష్టంగా పని చేయడం సాధ్యపడదన్నారు. మీరు చట్టాన్ని గౌరవిస్తూ అన్యాయాన్ని సహించకుండా ముందుకు వస్తే, మేము మీకు భరోసాగా ఉంటామన్నారు. ఈ ప్రమాదకర కాలంలో యువత మాదకద్రవ్యాలకు, ఆన్లైన్ బెట్టింగులకు బానిస కాకుండా, చదువు పై, ఉద్యోగాల పై దృష్టి పెట్టాలని తెలిపారు. మన గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంది. మీరు పోలీసులకు సమాచారాన్ని అందిస్తే, మేము తక్షణమే చర్యలు తీసుకుంటాం అన్నారు. వనితల పై జరిగే వేధింపులు, గృహ హింస, బాలల పై అప్రాప్యత చర్యలు ఇవన్నీ ఖచ్చితంగా శిక్షార్హమైనవే అన్నారు. ఇలాంటి విషయాలను ఎవరైనా షేర్ చేస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలపారు. ఇంకా ప్రజల సమస్యలు నేరుగా వింటూ వాటికి పరిష్కారం చూపడమే ఈ ప్రజా భరోసా కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. నేరాలు జరగకముందే ప్రజలను జమచేసి, సమస్యలను విని చర్యలు తీసుకోవడమే మా లక్ష్యం అన్నారు. పోలీసులు అంటే భయపడాల్సిన వారు కాదు నమ్మాల్సినవారు అన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా, నేరుగా పోలీసులను ఆశ్రయించండి. మా ద్వారాలు ఎప్పుడూ ప్రజల కోసం తెరిచి ఉంటాయాన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లింగారెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు





*తల్లాడ, జూలై 9, ప్రభాతవార్త :*

మండలంలోని వెంకటగిరి తదితర గ్రామాలలో బుధవారము ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలలోపు బాలికలతో సంఘాలను ఏర్పాటు చేయాలని ఏపీఎం అశోక్‌రాణి కోరారు. 60 సంవత్సరాల పైబడిన వృద్ధులతో సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. బ్యాంకు రుణాలు, శ్రీనిధి రుణాల ద్వారా మహిళా సంఘాల సభ్యులను ఎంటర్ప్రై నర్లుగా తయారు చేయాలన్నారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి ఎంతమంది సభ్యులు సంఘాలలో చేరారు, చేరని వారు ఎంతమంది తదితర వివరాలను సేకరించాలన్నారు. సంఘాలలో చేర్పించాలన్నారు. వికలాంగులతో సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో నిరక్షరాస్యుల ను గుర్తించి చదవడం రాయడం నేర్పించాలన్నారు. శ్రీనిధి ద్వారా రుణాలు పొంది సభ్యులు ఎవరైనా మృతి చెందితే రెండు లక్షలు రూపాయలు బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. సంబరాలను ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులతోపాటు సిపి సుభద్ర పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను లబ్దిదారులు వేగవంతం చేయాలి





*తల్లాడ, జులై 09, ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను లబ్దిదారులు వేగవంతం చేయాలని ఆర్డిఓ ఎల్. రాజేంద్రగౌడ్ విజ్ఞప్తిచేశారు. బుధవారం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో లబ్దిదారుల ఇళ్ళను ఆర్డిఓ, తల్లాడ ఎంపిడిఓ సురేష్‌బాబు, ఏఈ ఆస్మాతో కలిసి పరిశీలించారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళు ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో నిర్మించుకోవాలని, త్వరగా నిర్మాణం పూర్తైన వాటికి లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్‌తో గ్రామంలో ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకుల సమక్షంలోనే ఆర్డిఓ, ఎంపిఓలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాయి కుమార్, జక్కంపూడి చంద్రశేఖర్, సామినేని రామప్పారావు, జక్కంపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రెజరీ అధికారిగా అన్వర్‌హుస్సేన్

*జనగామ టౌన్, జూలై 9 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా నూతన ట్రెజరీ అధికారిగా ఎండి. అన్వర్ హుస్సేన్ (ఎఫ్.ఎ.సి) బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అన్వర్ హుస్సేన్ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాను మర్యాద పూర్వకంగా కలిసి పూలబోకేను అందజేశారు.



# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



*నాంపల్లి, 9జూలై, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన సమ్మెతో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని, వెంటనే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నాంపల్లి మండల వ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ కార్మిక వర్గం సమరశీల పోరాటాలద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్‌లను కేంద్రం తీసుకవచ్చిందని, ఉద్యోగుల భద్రతకు ముప్పు తెచ్చిందన్నారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కార్మిక చట్టాలను, హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికవర్గంపై ఉందన్నారు. దేశవ్యాప్త సమ్మె విజయవంతం అయ్యిందని ఈ సమ్మె కేంద్రానికి కనువిప్పు కలగాలని, బిజెపి ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాలని లేనిఎడల తగినవిదంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిద కార్మిక సంఘాల మండల నాయకులు కొమ్ము లక్ష్మయ్య, అందుగుల రాములు, రమావత్ కవిత, లలిత, నవనీత, రజిత, ఇందిర, యశోద, అబ్బనబోయిన వెంకటయ్య, నాంపల్లి నరేష్, మరియమ్మ, ఎల్లయ్య, యాదగిరి, వెంకటయ్య, రాములమ్మ, సులోచన, ఈరమ్మ, నాంపల్లి శ్రీనివాస్, దోటి నరసింహ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ హెచ్ఎస్‌లో షూస్, బ్యాగ్స్ పంపిణీ



*మర్రిగూడ, 9జూలై, ప్రభాతవార్త:*

మండలంలోని శివన్నగూడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, షూస్ పంపిణి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దాత నెర్లకంటి శ్రీనివాస్‌పాల్గొని స్వయంగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో చదువుకోవడానికి ఇలా చిన్న సహాయంకూడా ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని అన్నారు. ముందుముందు మరిన్ని సహాయ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు శ్రీనివాస్‌ను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభం శ్రీనివాస్‌రెడ్డి, తాజామాజీ సర్పంచ్ చిట్యాల సబిత్ యాదగిరిరెడ్డి, తాజా మాజీ ఎంపిటిసి గోపాల్, చైర్మన్ బాలం నరసింహ, చెన్నకేశవులు, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, వెంకట్‌రెడ్డి, ఊరె శ్రీనివాస్, ఎం. ఎల్లయ్య, కలకొండ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో కామ్రేడ్‌ల భారీ ప్రదర్శన

*తల్లాడ, జులై 09, ప్రభాతవార్త*

కార్మికులకు ఎనిమిది గంటలే పనిదినాలు కల్పించాలని దేశ వ్యాప్త సమ్మెలో భాగం తల్లాడలో బుధవారం కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక మిల్లుల వద్ద నుండి కార్మికులు ఎర్రజెండాలు చేతబట్టి ప్రభుత్వాలు కార్మికులను కట్టుబానిసలుగా మార్చి వారి సంక్షేమం కోసం ఉన్న లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందని, వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా రూ. 26 వేలు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రె మాదినేని రమేష్, డి. శ్రీనివాసరావు, మద్దోజు శ్రవణ్‌కుమార్, షేక్ లాల్‌మియా, సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, రాఘవ, రమణ, నల్లమోతు నరసింహారావు, సాయిన్ని ప్రకాశరావు, నల్లమోతు నరసింహారావు పాల్గొన్నారు.